సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
బుధవారం 16-4-2025
పేజీలు: 8

# విశ్వనాథ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏం జరుగుతోంది....?

- పరిశీలించిన జిల్లా అధికారుల జాయింట్ సర్వే
- యధావిధిగా కార్యకలపాలు
- కలెక్టర్, పోలీస్ కమిషనర్ లకు వేర్వేరు నివేదికలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** అక్కయ్య పాలెం లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మంగళ వారం అధికారులు సంయుక్త తనిఖీ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టూరిజం శాఖ నుంచి జగదీష్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ లూథర్ బాబు, జీవీఎంసీ ప్లానింగ్ , మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఇటీవల ఆ స్పోర్ట్స్ క్లబ్‌లో ఏడేళ్ల బాలుడు ఈత కొలనులో దిగి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తర్వాత (తరువాయి 2వ పేజీలో)

# గ్రేటర్ పీఠం కూటమిదే..!



- మ్యాజిక్ ఫిగర్ 74ను అధిగమించిన కూటమి పార్టీలు
- అవిశ్వాస ఓటింగ్‌కు అవసరమైన పూర్తి బలం సొంతం
- ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి కూటమి సభ్యుల సంఖ్య 75
- ఓటింగ్‌కు దూరంగా సీపీఐ, సీపీఎం మేయర్ సీటులో టీడీపీ..
- పీలాకు పట్టాభిషేకం లాంఛనమే..?
- జనసేనకు డిప్యూటీ మేయర్ పోస్టు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కూడా కూటమి ఖాతాలోకి వెళ్లిపోవడం దాదాపుగా ఖాయంగానే కనిపిస్తోంది. మేయర్‌పై అవిశ్వాస ఓటింగ్‌కు అవసరమైన బలాన్ని కూటమి సమీకరించుకుంది. వైసీపీ కార్పొరేటర్లు ఓటింగ్‌కు డుమ్మా కొట్టినా.. కోరంకు కావాల్సిన 2/3 సభ్యుల సంఖ్య 74కు మించి ఒక స్థానాన్ని అధికంగా కూటమి సొంతం చేసుకుంది. దీంతో మేయర్ సీటు వైసీపీ చేజారిపోనుంది. ఈ నెల 19వ తేదీన కూటమి విజయం లాంఛనమే అని తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలు విశాఖ జిల్లాను క్లీన్ స్వీప్ చేశాయి. జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాలను కైవసం చేసుకున్నాయి. అయితే జీవీఎంసీ పీఠం మాత్రం వైసీపీ ఖాతాలో

| జీవీఎంసీలో బలాలు | |
|---|---|
| టీడీపీ | 48 |
| జనసేన | 14 |
| బీజేపీ | 2 |
| కూటమి ఎక్స్ అఫీషియో | 11 |
| కూటమి మొత్తం స్థానాలు | 75 |
| వైసీపీ | 36 |

ఉండిపోయింది. వైసీపీకి ఉన్న ఏకైక ప్రథమ పౌరుని స్థానాన్ని కూడా దూరం చేయాలని కూటమి పార్టీలు మొదట్నుంచి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఇందుకోసం వైసీపీ కార్పొరేటర్లు కొంత మంది ఎర వేసి తమ వైపునకు తిప్పుకున్నాయి. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం జీవీఎంసీ పాలకవర్గం ఏర్పాటైన నాలుగేళ్ల వరకు మేయర్‌పై అవిశ్వాసం పెట్టే అవకాశం లేదు. దీంతో మార్చి 18వ తేదీ వరకు కూటమి వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం నాలుగేళ్ల నిబంధనకు గడువు తీరడంతో అవిశ్వాసానికి సిద్ధమైంది. ఇందుకు అవసరమైన బలాన్ని సమీకరించుకునే ఎత్తుగడలో నిమగ్నమైంది.

### ఫలించిన ఆపరేషన్ ఆకర్ష్

జీవీఎంసీ ఎన్నికలు 2021, మార్చిలో జరిగాయి. 98 వార్డులకు గానూ 58 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ 30, జనసేన 3, సీపీఐ, సీపీఎం, బీజేపీ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నారు. స్వతంత్ర అభ్యర్థులు నలుగురు గెలిచారు. ఈ సమయంలో వైసీపీ అధికారంలో ఉండడంతో ఇండిపెండెంట్లు నలుగురురు వైసీపీ పంచన చేరారు. దీంతో (తరువాయి 2వ పేజీలో)

# శ్రీశ్రీశ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు



(సూర్య ప్రతినిధి, విశాఖపట్నం)

శ్రీశ్రీశ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారిని మంగళవారం జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారి గర్భాలయంలో ఆలయ అర్చకులు పసుపు, కుంకుమతో ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో గాయత్రి అమ్మవారి చిత్ర పటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అమ్మవారి దయతో ఎటువంటి విపత్తులు, చెడు సంఘటనలు జరగకుండా ,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పట్ల స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణబాబుకి ఆలయ ఈవో, సిబ్బందిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద ఈ జిల్లా ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు 2,1,77 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 2,077 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత (తరువాయి 2వ పేజీలో)

# రైలింజన్‌లోంచి అర్బన్ బ్యాంకులోకి దూరిన బుల్లోడు...!

- నమ్మించి గొంతు కోశాడని ఉద్యోగుల గగ్గోలు
- తూర్పు కోస్తా నుంచి ఎక్కడెక్కడికో బదిలీ చేసేస్తున్న వైనం
- ఆందోళనలో వాల్తేరు రైల్వే అర్బన్ బ్యాంకు ఉద్యోగులు




**విశాఖపట్నం, ఏప్రిల్ 15, మేజర్‌న్యూస్ :** తూర్పు కోస్తా రైల్వేలోని విశాఖ కేంద్రంగా ఉన్న రైల్వే అర్బన్ బ్యాంకు ఉంది. ఈ బ్యాంకు ఆరంభమైనప్పటి నుంచీ రెండే రెండు శ్రామిక్ కాంగ్రెస్, శామ్రిక్ యూనియన్ అనే యూనియన్లకు చెందిన నేతలే పాలించారు. అయితే గత ఎన్నికలప్పుడు ఆ రెండు యూనియన్లకు ధీటుగా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్(ఎల్ఆర్ఎస్ఏ) తెరమీదకు వచ్చింది. తాము ఉద్యోగుల పక్షానే ఉంటామంటూ...ఊదరగొట్టింది. అవసరమైతే బ్యాంకు శాఖలను విస్తరించి ఉద్యోగులకు అందుబాటులోకి అర్బన్ బ్యాంకింగ్ సేవలను విస్తరిస్తామంటూ ప్రకటించింది. లోకో పైలెట్లుగా ఉన్న తమకు అసలు సిసల్కైన రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే తాము పట్టం కట్టాలనుకుంటున్నామని ... అందుకే తమకు...ఓ అవకాశం కల్పించి తమ సేవలు ఎలా ఉంటాయో చూడాలంటూ ప్రచారం ఊదరగొట్టడంతో రైల్వే ఉద్యోగులంతా నమ్మారు. ఆ యూనియన్‌కు అవకాశం ఇవ్వాలని (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# గ్రేటర్ పీఠం కూటమిదే..!

వారి బలం జీవీఎంసీలో 62కు పెరిగింది. టీడీపీ నుంచి కూడా నలుగురు అప్పటి అధికార పార్టీ వైపు మొగ్గు చూపించినప్పటికీ.. వారు అధికారికంగా చేరలేదు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 21వ వార్డు కార్పొరేటర్‌గా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఆ పార్టీ ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది. దీంతో అప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగా ఉంది. ఇప్పటి వరకు ఉప ఎన్నిక నిర్వహించలేదు. ఫలితంగా జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్ల సంఖ్య 61కి తగ్గినప్పటికీ.. జీవీఎంసీలో బలమైన పార్టీగా కొనసాగుతూ వచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఒక్కసారిగా ఈ బలాలు తారుమారయ్యాయి. మేయర్ సీటుపై కూటమి కన్నేయడంతో ఒక్కసారిగా సమీకరణాలు మారిపోయాయి. అప్పటి వరకు ఆధిపత్యాన్ని ప్రదర్శించిన వైసీపీ ఒక్కసారిగా చతికిలపడిపోయింది. ముందుగా స్వతంత్రులు నలుగురు వైసీపీని వీడి జనసేన తీర్థాన్ని పుచ్చుకున్నారు. అలాగే టీడీపీ కూడా ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టింది. గతంలో జరిగిన స్థాయి సంఘం ఎన్నికలకు ముందే 12 మంది వైసీపీ కార్పొరేటర్లకు తాయిళాల ఎర వేయడంతో వారు టీడీపీ గూటికి చేరిపోయారు. దీంతో జీవీఎంసీలో వైసీపీ బలం ఒక్కసారిగా 45కు పడిపోయింది. కూటమి అనుహ్యంగా 50 స్థానాలకు పుంజుకుంది.

### వైసీపీ ఎత్తులు చిత్తు

వాస్తవానికి జీవీఎంసీలో మేయర్ సీటు దక్కాలంటే సభ్యుల సంఖ్యలో సగం కంటే ఒక స్థానం అధికంగా వస్తే సరిపోతుంది. దీని ప్రకారం జీవీఎంసీలో 97 మంది కార్పొరేటర్లు ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యులు 14 మంది ఉండగా.. మొత్తంగా 111 మంది ఉన్నారు. వీరిలో సగం కంటే ఒక స్థానం ఎక్కువ ఎవరి వైపు ఉంటే వారికే మేయర్ సీటు దక్కుతుంది. అయితే మేయర్ సీటు దూరం కాకుండా ఉండేందుకు వైసీపీ పెద్దలు ఎత్తులు వేశారు. ఈ నెల 19వ తేదీన జరగనున్న అవిశ్వాస ఓటింగ్‌కు దూరంగా ఉంటే.. కోరం లేక ఓటింగ్ నిర్వహించే అవకాశం ఉండదని ఎత్తుగడ వేశారు. ఓటింగ్ నిర్వహించాలంటే.. ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి 2/3 సభ్యులు హాజరుకావాల్సి ఉంటుంది. దీని ప్రకారం ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి కౌన్సిల్‌లో 74 మంది పాల్గొనాల్సి ఉంది. వైసీపీ కార్పొరేటర్లు కౌన్సిల్‌కు రానిపక్షంలో కోరం లేక ఓటింగ్ జరిగే అవకాశముండదు. ఈ అవిశ్వాస ఓటింగ్ ప్రక్రియకు సీపీఎం, సీపీఐ కార్పొరేటర్లు దూరంగా ఉంటున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ క్రమంలో అవిశ్వాస ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించి వైసీపీ పెద్దలు క్యాంపు రాజకీయాలు నెల రోజుల ముందే తెరతీశారు. ఇందుకోసం కొంత మంది కార్పొరేటర్లను మొదటి బ్యాచ్‌లో బెంగుళూరుకు పంపించారు. ఈ విషయాన్ని పసిగట్టిన కూటమి నేతలు తెరవెనుక వ్యూహం నడిపారు. మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన సంఖ్యాబలం ఉన్నప్పటికీ.. కోరానికి అవసరమైన స్థానాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వైసీపీకి విధేయులుగా ఉన్న వారికి సైతం తాయిళాల ఎర వేశారు. గతంలో ఒక్కో వైసీపీ కార్పొరేటర్‌కు రూ.2 లక్షలు ఇస్తే.. ప్రస్తుతం మాత్రం కొంత మంది కార్పొరేటర్లకు టెంప్టింగ్ ఆఫర్‌ను ఇచ్చినట్లు తెలుస్తోంది. కొందరికి రూ.5 లక్షలు.. మరికొందరికి రూ.10 లక్షలు ఫిగర్ చెప్పినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఒక వైసీపీ కార్పొరేటర్ ఏకంగా డిప్యూటీ మేయర్ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఇలా అడిగిన ప్రతి ఒక్కరికీ రేట్ ఫిక్స్ చేయడంతో వైసీపీ కార్పొరేటర్లు నెమ్మదిగా చేజారిపోయారు. తాజాగా రెండు రోజుల క్రితమే గాజువాక మాజీ ఎమ్మెల్యేల తిప్పలనాగిరెడ్డి కుమారుడు తిప్పల వంశీరెడ్డి, విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న బెహరా భాస్కరరావు వైసీపీని వీడారు. వీరు త్వరలోనే జనసేన కండువా కప్పుకోనున్నారు. దీంతో కూటమి బలం కోరంకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌ను అధిగమించింది.

### కూటమికి మేయర్ లాంఛనమే..!

ప్రస్తుత బలాలను బట్టి చూస్తే అవిశ్వాస ఓటింగ్‌కు ఎటువంటి అడ్డంకి లేనట్లు కనిపిస్తోంది. కోరంకు అవసరమైన 74 స్థానాలను కూటమి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజా లెక్కల ప్రకారం టీడీపీకి 48 మంది, జనసేనకు 14 మంది, బీజేపీకి ఇద్దరు మొత్తం 64 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వీరి ఎక్స్ అఫీషియో సభ్యులైన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు 11 మంది ఉండడంతో మొత్తం కూటమి బలం 75కు చేరుకుంది. శ్రీలంకా టూర్‌లో ఉన్న వైసీపీకి కేవలం ఎక్స్ ఆఫీషియో సభ్యులతో కలిపి 36 స్థానాలకు పడిపోయింది. కోరంకు అవసరమైన 74 మంది కూటమికి ఉండడంతో అవిశ్వాస ఓటింగ్ ఎటువంటి ఢోకా లేదని కూటమి పార్టీలు ధీమాగా ఉన్నాయి. అయినప్పటికీ.. ముందస్తు జాగ్రత్తగా తమ కార్పొరేటర్లు కూడా మలేషియాకు పంపించాయి. ఈ నెల 19వ తేదీన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగే అవిశ్వాస ఓటింగ్‌లో కూటమి విజయం లాంఛనమే అని ఈ గణాంకాలు చెబుతున్నాయి.

### మేయర్ సీట్లో టీడీపీ

అన్నీ అనుకున్నట్లు జరిగితే మేయర్ సీటు టీడీపీకి దక్కనుంది. టీడీపీ ఫ్లోర్‌లీడర్‌గా ఉన్న పీలా శ్రీనివాస్ మేయర్ రేసులో ఉన్నారు. మరో ఇద్దరు కూడా మేయర్ స్థానాన్ని ఆశిస్తున్నప్పటికీ.. పీలా పేరును దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే డిప్యూటీ మేయర్ పోస్టు విషయంలోను కూటమిలో కల్లోలం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనసేనకు తప్పకుండా డిప్యూటీ మేయర్ పోస్టును ఇవ్వాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే టీడీపీలో కూడా నలుగురు కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ పోస్టు కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీ కూడా వైసీపీ బాటలోనే పయనించే అవకాశముంది. వైసీపీ తరహాలోనే ఇద్దరికి డిప్యూటీ మేయర్ పదవులు కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. జనసేనకు ఒకటి, టీడీపీలో ఒకరికి చోటు కల్పించాలని ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు ఆధారంగా ఈ పోస్టులను భర్తీ చేసే అవకాశముంది.

## విశ్వనాథ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏం జరుగుతోంది....?



ఈ స్పోర్ట్స్ క్లబ్‌ను మూసేయాలని స్థానిక ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు జిల్లా అధికారుల నుంచి కేంద్ర మంత్రుల వరకూ అందరికీ ఫిర్యాదు చేశారు. కానీ ఆ స్పోర్ట్స్ క్లబ్ మాత్రం యధావిధిగా కొనసాగిస్తున్నట్లు జాయింట్ సర్వే లో జిల్లా అధికారులు తేల్చారు. త్వరలోనే నివేదిక జిల్లా కలెక్టర్ కు అందిస్తామని అధికారులు చెప్పారు. కలెక్టర్ , పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు మేరకు పోర్ట్ స్టేడియంలోజాయింట్ సెక్యూరిటీ ఇన్స్పెక్షన్ నిర్వహించామన్నారు.

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు

సమయంలో అమోదించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో 41 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయతీల కొరకు 121 దరఖాస్తులకు గాను 12.91 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాల అమలు తిరు మరియు పురోగతి పై సమీక్షించారు. సురక్షిత తనిఖీ - ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వహించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 160 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగిందని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 420 పని తిరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎ పి ఐ ఐ సి ) వారు నూతనంగా మంజూరు చేయుబోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ సమావేశంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్.అయిషా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆది శేషు, ఎ.పి.ఐ.ఐ.సి జి .ఎమ్. ఎస్ నరసింహారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలింజన్‌లోంచి అర్బన్ బ్యాంకులోకి దూరిన బుల్లోడు...!

రైల్వే ఉద్యోగులంతా అనుకున్నారు. వీరి పాలన ఎలా ఉంటుందో చూడాలని కలలు కన్నారు. అనుకున్నట్టుగానే శ్రామిక్ కాంగ్రెస్‌తో జత కట్టి మొత్తానికి ఎల్ఆర్ఎస్ఏ కూడా ఆ ఎన్నికల్లో విజయం సాధించి శ్రామిక్ కాంగ్రెస్‌తో కలపి అధికార పీఠం ఎక్కింది. ఇప్పుడు ఎల్ఆర్ఎస్ఏ తరపున గెలిచిన ఓ బుల్లోడు మాత్రం బ్యాంకులోకి డైరెక్టర్‌గా దూరాడు. ఆ బుల్లోడి గురించే ఇప్పుడు బ్యాంకులో తీవ్ర చర్చ....రచ్చ జరుగుతోంది. సౌత్ ఈస్ట్రన్, సౌత్ ఈస్ట్రన్ సెంట్రల్, తూర్పుకోస్తా రైల్వేల ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ పేరిట 1909లో కోల్‌కతా కేంద్రంగా ఈ బ్యాంకు ఏర్పాటయ్యింది. ఈ బ్యాంకు ప్రధానంగా సౌత్ ఈస్ట్రన్ రైల్వే, సౌత్ ఈస్ట్రన్ సెంట్రల్ రైల్వే, తూర్పుకోస్తా రైల్వే జోన్‌లలో విస్తరించి ఉంది. ఈ బ్యాంకులో 350 మంది సిబ్బంది 1.40 లక్షల షేర్ హోల్డర్స్ కు సేవలందిస్తున్నారు. విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు డివిజన్‌లోనే దాదాపు 12 వేలకు పైగా ఖాతాదారులున్నారు. దాదాపు 115 ఏళ్ల తర్వాత ఎల్ఆర్ఎస్ఏ, శ్రామిక్ కాంగ్రెస్ సంయుక్తంగా కార్యవర్గం ఎన్నికైంది. అయితే ఎల్ఆర్ఎస్ఏ అధికారం పీఠం అధిష్టించినప్పటి నుంచీ బుల్లోడి పాలన స్వప్రయోజనాల వైపు మళ్లడాన్ని ఉద్యోగులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. వేలాది మంది ఖాతాదారులు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అర్బన్ బ్యాంకు ఉద్యోగులపై ఫోకస్ పెట్టింది. ఇక్కడ ఉన్న ఆ రెండు యూనియన్లకు చెందిన ఉద్యోగులను ఇక్కడి నుంచి దూరంగా ఎలా తరిమికొట్టాలని ప్రణాళికలు రచించింది. ఎలాంటి ఆరోపణలు లేకున్నా వాటినే భూతద్దంలో పెట్టి వాల్తేర్ బ్రాంచిలో పని చేస్తున్న 40 మంది ఉద్యోగుల్లో మొదటి విడతగా ఇటీవల ఓ15 మందిని తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధి దాటించి సౌత్ ఈస్ట్రన్ రైల్వేలోని చక్రధర్‌పూర్ డివిజన్‌కు బదిలీ చేసేశారు. ఆ 15 మందిలో అయిదుగురు మహిళలు జార్కండ్ రాష్ట్రానికి బదిలీ చేశారు. ఓ వ్యక్తిని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కి, మరో వ్యక్తిని ఖుర్దారోడ్, భువనేశ్వర్‌లకు బదిలీ చేసేశారు. గతంలో ఎప్పుడూ ఇంత దూరంగా బదిలీ చేసిన దాఖలాలు లేవు. కానీ ఈ బదిలీలు పరిశీలిస్తే ఆ ఉద్యోగులపై ఎంత కసి పెంచుకున్నారో అని తెలుస్తోందని తోటి ఉద్యోగులే ఆవేదన చెందుతున్నారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. బదిలీ అయిన ఉద్యోగులు ఒక్కొక్కరూ దాదాపు 16, 17 గంటల ప్రయాణ దూరంలోకి బదిలీ వేటు వేశారంటే ఇది సాధారణంగా జరిగిన బదిలీలు కావని అంటున్నారు. 2019-24 మధ్య కాలంలో జరిగిన బదిలీల్లో కూడా ఇంత పెద్ద సంఖ్యలో...అల్లంత దూరాన బదిలీలు జరిగిన దాఖలాలు లేవని ఉద్యోగ నేతలు అంటున్నారు. కొత్తగా అధికారం చేపట్టిన ఓ ఇద్దరు డైరెక్టర్లు అతి నిర్ణయం కారణంగానే ఇప్పుడు బ్యాంకు పరిస్థితి రోడ్డున పడేలా ఉందని అంటున్నారు. లోకో రన్నింగ్ స్టాఫ్‌గా ఉంటూ ఎన్నికల బరిలో ఉన్నప్పుడు బ్యాంకు చిరుద్యోగులకు ట్రాన్స్‌ఫర్ పాలసీ నాలుగేళ్లు, అధికారులకు మూడేళ్లు అంటూ కొత్త నిబంధనలను ప్రచారాస్త్రంగా మలచుకున్నారు. విజయం సాధించిన తర్వాత అర్బన్ బ్యాంక్ ఉద్యోగుల కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యే పరిస్థితి తీసుకొచ్చారని ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నారు.

# జనసేన నాయకుడుపై దాడికేసులో ఒకరు అరెస్టు

**రామభద్రపురం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఈ నెల 13వ తేదీన జనసేన నాయకుడు మహంతి ధనంజయపై దాడిచేసిన కేసులో ఒక వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్టు బొబ్బిలి డిఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన బోను అక్కునాయుడు కొబ్బరి బొండాల కత్తితో ధనంజయపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం విధితమే. భూమి ఎ = వివాదం కారణంగా ఈ దాడి చోటుచేసుకుందని తెలిపారు. సుమారు 20 సెంట్ల భూవివాదంపై హైకోర్టులో స్టేఆర్డర్ ఉందని, అయితే అదే స్థలంలో అక్కునాయుడు ఇటీవల పండ్ల ద ఖాణం పెట్టుకోవడానికి సిమెంట్ స్తంభాలు వేశాడు. దీంతో జనసేన నాయకుడు ధనంజయ్ దీనిపై తహసీల్దార్, స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ కోపంతో ధనంజయ్ ను చంపాలన్న ఉద్దేశ్యంతో ప్రణాళిక రచించాడు. ధనంజయ్ ఇంటికి వస్తాడని ఆటోలో కాపుకాసి కొబ్బరి బొండాల కత్తితో తలపైనా, వీపుపైన, చేతిపైనా గాయపరిచాడు. దీంతో గాయపడిన వ్యక్తిని బొబ్బిలి ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి విజయనగరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అయితే తీవ్ర గాయాలైన ధనంజయ్ పరిస్థితి ప్రస్తుతంనిలకడగా ఉందని, ప్రాణాపాయం లేదని ఆమె తెలిపారు. ఈ మేరకు నింధితుడుని మంగళవారం విలేఖర్ల ముందు హాజరుపరిచారు. అనంతరం నింధితుడు అక్కునాయుడును మంగళవారం సాలూరు కోర్టుకు తరలించనున్నట్టు



తెలిపారు. ఈ సమావేశంలో బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు, ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐలు రమణ, అప్పరావు, కానిస్టేబుళ్లు నాగార్జున, రవికుమార్ పాల్గొన్నారు.




# మూలపేటలో డస్ట్ బిన్నుల పంపిణీ - సర్పంచ్ నాయుడు

మునగపాక ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ మండలంలో మూలపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు అధ్యక్షతన గ్రామసభ మంగళవారంనిర్వహించారుఈ గ్రామసభలో పారిశుధ్యం మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంటింటి కి చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. అలాగే మన ఊరులో ఉన్న %హాబ్రోజ%( చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ) ద్వారా తయారైన వర్మికంపోస్ట్ కూడా అతి తక్కువ ధరకే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మొల్లేటి గంగాధర్ ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, అనకాపల్లి ఆవకాల సంఘం చైర్మన్ ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ ఆడారి అమ్మాజీ మొల్లేటి గోవిందరావు కాండ్రేగుల వరలక్ష్మి కాండ్రేగుల నాని బీశెట్టి నారాయణమూర్తి ఎల్లపు హైమావతి వాకపల్లి నూకాలమ్మ కూటమి నాయకులు ఆడారి జనార్దన్ రావు సరగడం నాగేశ్వరరావు బీశెట్టి నాగేశ్వరరావు, కాండ్రేగుల నాగేంద్ర., కొలుసు వెంకట అప్పారావు.



కాండ్రేగుల నాగేశ్వరరావు గ్రామ పెద్దలు బి శెట్టి పైడికొండ బొడ్డెడ ఆదిరాజు కాంట్రేగుల ఆదినారాయణ ఆడారి చిరంజీవి సరగడం భాస్కరరావు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆశ కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు



### పకృతి వ్యవసాయం ఉత్పత్తులు వల్ల

# ప్రజాఆరోగ్యంనకు మేలు

గొలుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గల ఎంపీడీవో కార్యాలయం వద్ద వెలుగు సాధికార సంస్థ వద్ద ప్రకృతి వ్యవసాయ ద్వారా పండించిన కూరగాయలు ఆకుకూరలతో ఎంతో ఆరోగ్యానికిమేలు జరుగుతుందని ఏపీఎం కరుణానిధి అన్నారు మంగళవారం నాడు గొలుగొండ ఎంపీడీవో ఏపీ కమ్యూనిటీ మేనేజ్మెంట్ నేచురల్ పార్మింగ్ ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయ పంటల ఉత్పత్తి ల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి ఈ పావని కె పార్వతి పాల్గొని ఉన్నారు

### మాడుగుల ఎక్సేంజ్ సిఐ గా ఎల్ ఉపేంద్ర బాధితులు.



వి మాడుగుల మేజర్ న్యూస్ మాడుగుల ఎక్సేంజ్ సిఐ గా ఎల్ ఉపేంద్ర బాధితులు స్వీకరించారు ఈయన మాట్లాడుతూ నాట్ సారా గంజాయి వంటి అక్రమ రవాణా లు ను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తానని గ్రామాల్లో నాటుసారా తయారీదారుల పై ని గా పెడతానని ఆయన అన్నారు ఈయన గోపాలపట్నం పార్వతీపురము సిఐ గా పనిచేసి మాడుగుల కు బదిలీపై వచ్చారు

### సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన నర్సీపట్నం సీడీపీవో మేరీ సువార్త.



నర్సీపట్నం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్: నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టులో నీతి నిజాయితీలతో పనిచేస్తూ అధికారులు నాయకుల ప్రశంసలు పొందుతూ నిత్యము పని ఒత్తిడితో బిజీగా ఉంటున్న సిడిపిఓ మేరీ సువార్త కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని మరొకసారి రుజువు చేశారు. సంగీతంలో పట్టు సాధించారు. నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిఓ మేరీ సువార్త బృందం సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. హైదరాబాద్ హెలెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వాహకుల చేతుల మీదుగా ఆమె సోమవారం మెడల్ అందుకున్నారు. ఉన్నత విద్యను అభ్యసించి మహిళా శిశు సంక్షేమశాఖలో సీడీపీవోగా ఉద్యోగం సాధించిన మేరీ సువార్తకు సంగీతం అంటే మక్కువ. హెలెల్ మ్యూజిక్ స్కూల్ ప్రోత్సాహంతో క్రిస్టియన్ గీతాలపై ప్రపంచ స్థాయిలో జరిగిన ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. కీబోర్డు వాయిస్తున్న సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో మేరీ సువార్త ఉన్నారు. పాస్టర్ ఆగస్టిన్ చేతుల మీదుగా మెడల్తోపాటు సర్టిఫికెట్ ఆమె అందుకున్నారు. పట్టుదలతో సంగీతం నేర్చుకున్నానని, గిన్నిస్ వరల్డ్ రికార్డుతో అరుదైన గౌరవం దక్కిందని సీడీపీవో మేరీ సువార్త ఆనందం వ్యక్తం చేశారు. విదసం ఐక్యవేదిక. ఏపీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు. ప్రజా సంకల్ప వేదిక హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్లాజీ అభినందనలు తెలిపారు.

## వాట్సప్ గవర్నెన్స్ పై ఇంటింటా ప్రచారం



రావికమతం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ : ఇకపై అన్ని ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్స్ లో అందుబాటులోకి వచ్చాయని ఎండిఓ కే.వెంకన్న బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో వాట్సప్ గవర్నెన్స్ పై ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే చేర్చాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అన్ని ప్రభుత్వ సేవలు, ధ్రువీకరణ పత్రాలు, నిస్సటి సమయానికి చేరుతాయి అన్నారు. దీనికోసం ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు 9552300009 నెంబర్ తో మన మిత్ర సేవ్ చేసుకోవాలనీ తెలిపారు. దీని ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు తెలియని నెంబర్ నుండి ఫోను వచ్చిన యెడల ఆన్సర్ చేయవద్దన్నారు. ముఖ్యంగా ఓటీపీ నెంబర్లు ఇతరులకు తెలుపవద్దని సూచించారు. మహిళలందరూ వారి ఫోన్లో శక్తి యాప్ ఇన్ స్టాల్ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిడెంట్ స్వామి , పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తవ్వితే కఠిన చర్యలు - ఎస్సై, తహసిల్దార్



మునగపాక ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ పాటిపల్లి, తోటాడ రెవెన్యూ పరిధిలో ఉన్న కొండలను ఆదివారం, సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు సెలవు దినాలు కావడంతో అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేపట్టడంలో, ఫిర్యాదు అందడంతో మంగళవారం మండల తహసిల్దార్ ఆదిమహేశ్వరరావు, ఎస్సై పీ ప్రసాదరావు, ఏఎస్ఐ మన్మధరావు, వీఆర్వోలు సింహాచలం,రమణ సంయుక్తంగా పోలీసు రెవెన్యూ సిబ్బంది నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, గ్రావెల్ తవ్వడానికి ఎవరికి ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా చేపడితే కఠిన చర్యలు తప్పవని, వాహనాలు సీజ్ చేస్తామని, ఎస్ఐపి ప్రసాదరావు, తాసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు తెలిపారు

## అవంతి ఇంజనీరింగ్ కాలేజీ లో పోక్సో చట్టం, ట్రాఫిక్ నిబంధనలు పై విద్యార్థులు కు అవగాహనా సదస్సు

### విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ....




. నర్సీపట్నం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ : మాకవరపాలెం మండలం తామరం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. శక్తి బృందాలతో కలిసి మాకవరపాలెంలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడ వద్దని గంజాయి. డ్రగ్స్. మద్యం వంటి వాటిలకి బానిసలు కావద్దని. టీనేజ్లో ప్రలోభాలకు లోను కావద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకసారి కేసులో ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. మీరు చేసిన చిన్న తప్పుకు కుటుంబ సభ్యులు బంధువులు పరువు పోతుందని సమాజంలో తలదించుకొని బ్రతికే పరిస్థితులు వస్తాయని తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అంశాలు...పోక్స్ చట్టం మరియు దాని చట్టపరమైన పరిణామాలుట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలుమాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణశక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు డౌన్లోడ్లను ప్రోత్సహించడంమహిళలపై నేరాలు మరియు భద్రతా చర్యలుర్యాగింగ్ వ్యతిరేక అవగాహన మరియు దాని పరిణామాలు పై వివరించడం జరిగింది. ప్రిన్సిపల్ మోహనరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని తండ్రి తండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తప్పుడు పనులు చేసి శిక్షలకు గురి కావద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఏడు వందలు కు పైగా విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది అవగాహన సమావేశంలో పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై దుక్కి పశువులు మృతి.

దుంబ్రిగుడ, ఏప్రిల్ 15 మేజర్ న్యూస్–

మండలంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామంలో పిడుగు పడింది. పెదపాడులో ఈదురు గాలులు, మెరుపులతో కురిసిన భారీ వర్షంతో పిడుగుపాటుకు గురై ర మూగజీవాలు మృత్యువాత చెందాయి. ఆ గ్రామానికి చెందిన కొర్రా హరి అనే 'రిజనుడి నాలుగు దుక్కి పశువులు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షం పడుతుండడంతో మేతకు తీసుకెళ్లిన దుక్కి పశువులను ఇంట్లో తీసుకొచ్చి పశువుల శాలలో పెట్టారు. పశువుల శాలపై పిడుగు పడడంతో నాలుగు దుక్కి పశువులు మృత్యువాత చెందాయని ఆయన వాపోయారు. సుమారు రూ 1లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## ప్రజలకు అందుబాటులో ఈఎస్ఐ ఆసుపత్రి



**బొబ్బిలి, ఏప్రిల్ 15: మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి ని ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు సోమవారం బొబ్బిలి పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిని బేబీ నాయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరి కీ అందుబాటులో ఉండే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని వచ్చిన వినతుల కారణంగా ఎమ్మెల్యే బేబీనాయన ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడిన అనంతరం ప్రజలందరికీ అందుబాటులో ఉండే చోట మెరుగైన సదుపాయాలతో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు శరత్, మాజీ కౌన్సిలర్ సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత



**పూసపాటిరేగ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** మండలంలోని పులివెందుల పేట గ్రామంలో 8పూరిల్లులు దగ్ధం అవ్వగా, కాలి బూడిదైన ఘటనా స్థలాలను పరిశీలించి బాధితులను తాసిల్దార్ గోవింద ప్రజా ప్రతినిధులతో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చే ప్రయత్నం చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సమకూర్చిన టార్పాలిన్లు,దుప్పట్లు, వంట సామాగ్రి వస్తువులను తాసిల్దార్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఇదే సమయంలో బాధిత కుటుంబాలకు తాసిల్దార్ గోవింద మానవతా దృక్పథంతో రూ. 5 వేల నగదును అందించగా, పతివాడ ఎంపీటీసీ సభ్యులైన పతివాడ అప్పలనాయుడు రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త చందక మన్మధరావు, సర్పంచు పైడి రాము తదితరులు పాల్గొన్నారు.

## మెరకముడిదాం పీహెచ్సీని సందర్శించిన డీఎం&హెచ్వో



**మెరకముడిదాం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** మెరకముడిదాం పి. హెచ్. సి.ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. ఎస్. జీవన్ రాణి మంగళవారం సందర్శించారు . పీ హెచ్ సి సిబ్బంది హాజరు పట్టికను , ఓ.పి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న NCDCD, రాష్ట్రీయ బాల సురక్ష కార్య క్రమం, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ABHA మొదలగు సర్వే కార్య క్రమాలు పై ఆరా తీశారు. 104 సేవలు పనితీరుపై కూడా ఆరా తీశారు. ప్రతీ నెలా పీ హెచ్ సి నందు 5 నుండి 10 డెలివరీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సీజనల్ వ్యాదులు పైనా, వడదెబ్బ కు గురి కాకుండ ప్రతీ గ్రామము లో MLHPs, ANMs, ఆశ కార్య కర్తలు ద్వారా అవగహన కల్పించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా డిఎం అండ్ హెచ్ ఓ గర్భాం పీహెచ్సీ ని కూడా సందర్శించినట్లు తెలియ వచ్చింది అయితే ఈ విషయం ను గర్భాం పిహెచ్ సి సిబ్బంది ధ్రువీకరించలేదు.

## సరైన జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు



**బాడంగి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** సరైన జాగ్రత్తలను తీసుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని అగ్ని మాపక అధికారి రామ సూర్యారావు అన్నారు మంగళ వారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు లో భాగంగా రెండవ రోజు డొంకిని వలస రైల్వే స్టేషన్లో అగ్ని ప్రమాదాలను నివారించే విధి విధానాలపై అవగాహన కల్పించారు ఫైర్ డ్రిల్లింగ్ ప్రదర్శనచేసి రైల్వే పాసింజర్లకు అవగాహన కల్పించారు కరపత్రాలను అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అగ్నిమాపక సిబ్బంది రైల్వే స్టేషన్ అధికారి పాసింజర్లు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశం లో చెత్త వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**(బొబ్బిలి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్)** పట్టణం లోని ఖాళీ పదేశం లో చెత్తలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ జిల్లా ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రిలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో ఆరిగంగయ్య షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా, శ్వేతా చలపతి స్కూలు, దిబ్బ వీధి రోడ్డు, బొడ్డు వారి కళ్యాణ మండపం ఏరియాలలో పర్యటించారు. అలాగే ఖాళీ స్థలాలలో చెత్తలు వేయకుండా చూడాలని, రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని మరియు కాలువలలో సిల్టు తొలగించి నీరు పారేవిధంగా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.




## మే 12న పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 15 , మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవాన్ని మే 12న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ కెఎన్ విడివి ప్రసాద్ తెలిపారు. తమ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేవర ఉత్సవం గురించి వివరించారు. మే 12వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు పైడితల్లి అమ్మవారి వనం గుడివద్ద భారీ ఊరేగింపు ప్రారంభమై, గంటస్థంభం మీదుగా హుకుంపేట చేరుకుంటుందని తెలిపారు. తిరిగి రాత్రి 10 గంటలకు హుకుంపేటలోని అమ్మవారి చదురువద్ద పూజల అనంతరం బయలుదేరి, మంగళవారం ఉదయానికి మూడు లాంతర్ల సమీపం లోని అమ్మవారి చదురుగుడికి చేరుకుంటుందని చెప్పారు. ఈ ఉత్సవంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పైడితల్లి ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు మాట్లాడుతూ, అమ్మవారి దేవర ఉత్సవాన్ని సంప్రదాయభద్దంగా, అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా వైశాఖమాసం మే 12న అమ్మవారి వనం గుడివద్ద ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో, ఘటాలతో, కోలాటాలు, విచిత్ర వేషధారణలతో భారీ ఊరేగింపుతో అంగ రంగవైభవంగా హుకుంపేట తీసుకొనివెళ్లి, అక్కడి చదురువద్ద పూజలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం రాత్రి 10 గంటల సమయంలో ఊరేగింపు బయలుదేరి అమ్మవారి చదురుగుడికి చేరుకుంటామని తెలిపారు. అక్కడినుంచి తెల్లవారుఝామున ఉదయం 4 గంటల ప్రాంతంలో బయలుదేరి అమ్మవారి జన్మస్థానమైన పెద్ద చెరువు చేరుకొని, అక్కడ సంప్రదాయానుసారం ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ఆహ్వానం పలికి, పెద్దచెరువు మట్టిని తోడ్కొని వచ్చి, చదురుగుడిలో పూజలు నిర్వహణ అనంతరం అక్కడే పైడిమాంబ అమ్మవారు కొలువు దీరుతారని తెలిపారు. ఆరోజు నుంచి సుమారు ఆరునెలల పాటు ఆశ్వీజమాసంలో జరిగే ఉయ్యాల కంబాల ఉత్సవం వరకు పైడితల్లి అమ్మవారు చదురు గుడిలోనే ఉండి భక్తులకు దర్శనం ఇస్తారని వెంకటరావు వివరించారు. విలేకర్ల సమావేశంలో శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఉద్యోగులు ఏడుకొండలు, రమేష్, తలయారి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

## వెయ్యి రోజులు బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకోవాలి



**మెరకముడిదాం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :** .సంయుక్త పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8-4-2025 నుండి 22-4-2025 వరకు జరుగుతున్న పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని మంగళవారం ఉత్తరావల్లి లో పరిధిలో నాలుగు అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమంను సూపర్వైజర్ జె. లక్ష్మి నిర్వహించారు. ఉత్తరావల్లి తో పాటు బుదరాయవలసలో మూడు సెంటర్లు లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల వరకు అనగా 1000 రోజుల వరకూ చాలా శ్రద్ధగా సంరక్షణ చేయాలని, అలా చేసిన పక్షంలో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటుందని సూపర్వైజర్ లక్ష్మి గర్భిణీలకు తెలియజేశారు. తల్లి బిడ్డల సంరక్షణ కొరకు వెయ్యి రోజులు కార్యక్రమములో వారికి పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలు, శక్తి కోసం ఐరన్, కాల్షియం మాత్రలను అందించటం జరుగుతుందన్నారు .అలాగే గర్భిణీ, బాలింతలకు వెయ్యి రోజులు ఓటిఆర్ ద్వారా పోషకాహారం అందించడం జరుగుతోందన్నారు. గర్భిణీలకు అంగన్వాడి కార్యకర్తలు,ఆశాలు, ఏఎన్ఎంలు అవగాహన కల్పించాలన్నారు. తరచూ గృహ సందర్శన చేసి, గర్భిణీలకు కుటుంబ సభ్యులు నుండి కావలసిన అవసరాలను తీర్చుటకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి తల్లి బిడ్డ పుట్ట నుండి మురుపాలు తాగించుటకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు అలాగే ఆరు నెలల పాటు తల్లిపాలు అందించాలని, తల్లిపాలు ఆవశ్యకతను తెలియజేసారు. బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, కిషోరి బాలికలు తీసుకోవలసిన ఆహారం, వారు తీసుకోవలసిన ఇతర పరిశుబ్రమైన అలవాటులు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి తో పాటు అంగన్వాడీ కార్యకర్త లు టి. మాలతి. జె. జ్యోతి, టి లత, ఐ. లోకేశ్వరి, తల్లులు పాల్గొన్నారు.




## జైలు ముద్దాయిలకు త్వరితగతిన వారి యొక్క కేసు పరిష్కరించే దిశా జిల్లాలో క్రైమ్ రేట్ ను తగ్గించాలి



## అగ్ని ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలి

**- కరపత్రాలను పంపిణీ చేసిన అగ్నిమాపక సిబ్బంది**

రణస్థలం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:

ఫైర్ వారోత్సవాలలో భాగం గా మంగళవారం రణస్థలం లో సూర్య స్కూల్ జంక్షన్, తాసిల్దార్ కార్యాలయం జంక్షన్ మరియు సర్కిల్ ఆఫీస్ జంక్షన్ వద్ద రణస్థలం అగ్నిమపాక సిబ్బంది స్కూల్ సేఫ్టీ మరియు హౌస్ హెూల్డ్ సేఫ్టీ నకు సంబందించిన కరపత్రాలను పంపిణి చేసి అక్కడున్న వారికీ వాటి గురించి వివరించటం జరిగింది. తదుపరి శ్రీ రామాంజనేయ థియేటర్ రణస్తలం నందు అక్కడ ఉన్న సిబ్బంది మరియు ప్రజలకు థియేటర్ నందు తీసుకోవలసిన జాగ్రత్తగా పట్ల అవగాహన కల్పించటం మరియు వారికీ కరపత్రాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి పైల అశోక్ ప్రమాదాల నుంచి కాపాడుకోవడం ఎలా అనే విషయంపై సూచనలు సలహాలు ఇస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి గ్రామ సభ కీలకం



సరుబుజ్జిలి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించాలంటే గ్రామసభ ఎంతో కీలకమని సర్పంచ్ ప్రతినిధి బి.హరిబాబు అన్నారు. సరుబుజ్జిలి మండలం సరుబుజ్జిలి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుకు, వీధి దీపాల నిర్వహణ, ఇతర అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. అందరి ఆమోదంతో పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యండ రామారావు, దవళ సింహాచలం, ఈ. ప్రభాకర్, కె.రవికుమార్, బి.శ్రీనివాసరావు, సిహెచ్ అప్పారావు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి



ఆమదాలవలస, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

ఆమదాలవలస ( శ్రీకాకుళం రోడ్డు) రైల్వే స్టేషన్ సమీపంలో వెంగళరావు కాలనీ వద్ద మంగళవారం ఉదయం రైలు ఢీకొని యువకుడు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు బూర్జ మండలం పాలవలస గ్రామానికి చెందిన శ్రీనివాసరావు (44)గా గుర్తించినట్లు జి అర్పి ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. శ్రీనివాసరావు రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్థానిక జిల్లా కోర్టు లో పోలీసు అధికారులతో భేటీ




శ్రీకాకుళం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు జిల్లా లో గల జైలు ముద్దాయిలకు లో బెయిల్ ఇచ్చి కూడా నిలిచిపోయిన , అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మరియు మహిళలను ఈ యొక్క కార్యక్రమంలో చర్చించి వారిని బెయిల్ పై త్వరితగతిన బయటకు పంపించడం లో ఈ యొక్క కార్యక్రమం ముద్దాయిలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపి పోలీసులకు మరియు న్యాయవాదులతో మాట్లా డారు.అలాగే రానున్న జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని జిల్లాలో గల పోలీసు అధికారులు అందరితో కూర్చుని చర్చించి రాజీ పడదగ్గ క్రిమినల్ కేసు లను ఎక్కువ చేయాలని సూచించారు. ప్రమాదవసత్తున జరిగే మోటారు యాక్సిడెంట్ కేసులలో కొంతమంది వ్యక్తులు యాక్సిడెంట్ చేసి వెళ్లిపోవడం చేస్తుంటారు ఇలాంటివారు చేతికి చిక్కక పోవడం వలన ప్రమాదం నకు గురి కాబడిన వ్యక్తులు లకు సరియైన న్యాయం చేకూరకపోవడం జరుగుతుంది ఇలాంటి వారికి న్యాయపరమైన హక్కులను వివరిస్తూ వారికి లాభం చేకూర్చడమే న్యాయ సేవాధికార సంస్థకు తెలిపిన యెడల వారికి న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి భాస్కరరావు ఒకటవ అదనపు జిల్లా జడ్జి, సిహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్ మూడవ అదనపు జిల్లా జడ్జి, ఎస్ ఎం ఫణి కుమార్ నాల్గవ అదనపు జిల్లా జడ్జి, ఆర్ సన్యాసినాయుడు కార్యదర్శి న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కె వి ఎల్ హిమబిందు సివిల్ జడ్జ్, పి శ్రీనివాసరావు అడిషనల్ ఎస్పీ, జిల్లాలో గల పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు, కె ఆఫీసు వారు పాల్గొన్నారు

## కాలువల నిర్మాణాలకు శంకుస్థాపన



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం కొర్లకోట కొత్త కాలనీలో కాలువల నిర్మాణాలకు మంగళవారం సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు శంకుస్థాపన చేశారు. కాలనీలో మురుగు కాలువల లేక నివాసితులు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లగా, కాలువల నిర్మాణాల కోసం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఉపాధి హామీ కాంపోనెంట్ నిధుల ద్వారా సుమారు 26 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. దీంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సువ్వారి కృష్ణారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్ భాను



రణస్థలం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:

రణస్థలం మండలం రణస్థలం పంచాయితీలో ఉపాధి హామీ పనులను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచు ల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పనులు ను ప్రారంభించి పేద ప్రజలకి జీవనోపాధిక తోడ్పడడానికి సహాయ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ ,చిన్నారావు , భావరాజు అప్పారావు , కోరాడ అప్పారావు , జనసేన నాయకులు సువ్వాడ రామారావు , ఫీల్డ్ అసిస్టెంట్ మంతి భాష , గొర్లె హరి , గొర్లె గోవింద్ , కేలం వెంకటరమణ , కేల్ల లక్షం నాయుడు , కేల్ల అప్పల నాయుడు , ఎన్డీఏ కుటమి నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ యువజన నాయకులు, గ్రామ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య పూజలు



ఆమదాలవలస, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విశ్వావసు నామ సంవత్సర విదియ సందర్భంగా మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో లోకకల్యాణం, విశ్వా శాంతి చేకూరాలని కోరుతూ శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆవార్ణార్చనా అభిషేకాలు జరిపినట్లు తెలియజేశారు. లలితా సహస్రనామ స్తోత్రము, పారాయణం, హెూమాలు నిర్వహించారు. ఈ పూజల్లో పట్టణానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు.



కొత్తూరు ఏప్రిల్ 15(మేజర్ న్యూస్)పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కృషితో కొత్తూరు మండల కేంద్రంలో టైలరింగ్ శిక్షణ కేంద్రం మంజూరైనట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు వెల్లడించారు ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో ఆయన మాట్లాడు తూ ఎమ్మెల్యే ఎంపిక చేసిన అభ్యర్థులను ఎమ్మెల్యే సూచనలు మేరకు ప్రస్తుతం తాత్కాలికంగా కొత్తూరు కేజీబివి హాస్టల్ భావనంలో అభ్యర్థుల రిజిస్ట్రేషన్ చేశారు. ఈ టైలరింగ్ శిక్షణ కేంద్రం ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభిస్తారని లోతుగెడ్డ తెలియ జేశారు. కేంద్రం ప్రారంభమయ్యే వరకు ఇక్కడే ఉంటుందని, ఆ తర్వాత యంపిడిఓ కార్యాలయం లో ఒక భవనం మరమ్మతులు చేసి అక్కడకు ఎమ్మెల్యే సూచనలు మేరకు తరలించడం జరుగుతుంద ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తులసీ వర ప్రసాదరావు తో సహా శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సహకారం అందజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు కు కృతజ్ఞతలు తెలిపారు. దారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గరుగుబిల్లి సచివాలయంలో పేరుకే ఆధార్ కేంద్రం

- దాదాపు సంవత్సరం నుంచి అందని ఆధార్ సేవలు
- మరమ్మతులకు గురైనా పట్టించుకోని సచివాలయ సిబ్బంది
- ఇది గరుగుబిల్లి సచివాలయం సిబ్బంది తీరు...
- ఉల్లిభద్ర,రావివలస,ఆధార్ కేంద్రాలకు వెళుతున్న ఈ ప్రాంత ప్రజలు




**గరుగుబిల్లి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలోని ఆధార్ కేంద్రం మూతపడి దాదాపు సంవత్సరం పైపడుతున్నప్పటికి పట్టించుకునే అధికారులు కరువయ్యారు.దీంతో ఆధార్ సేవలు నిమిత్తం ఈప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు.అయినప్పటికి అధికారు లకు చీమకుట్టి నట్లయినా లేదని పలువురు పేర్కొంటున్నారు.ఏదో విధులకు హాజరయ్యామా లేదా అన్న చందంగా సిబ్బంది వ్యవ హరిస్తున్నారు తప్ప ఆధార్ కేంద్రం ద్వారా సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లిన దాఖలాలు లేవని పలువురు అంటున్నారు. మూతపడిన ఆధార్ కేంద్రమును తెరిచి సేవలు అందించు దామన్న కనీస బాధ్యతను విస్మరించారని పలువురు అంటున్నారు.ఆధార్ కేంద్రం పనిచేయక సంవత్సరం పై పడుతున్నప్పటికి ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.అటువంటప్పుడు గరుగుబిల్లి సచివాలయంలో ఆధార్ కేంద్రంను ఎందుకు ఏర్పాటు చేయా లని ప్రజలు అంటున్నారు.ఆధార్ కేంద్రంలో ప్రజలకు సేవలు అందుతు న్నాయా లేదా అనే విషయం ఆన్ లైన్ లో తెలుస్తుంది. అయినప్పటికి దాదాపు సంవత్సరం పై బడుతున్న ప్పటికి ఆధార్ కేంద్రం ద్వారా సేవలు అందుతున్నాయా లేదా అనే విష యంను ఉన్నతాధికారులు పరిశీలిం చకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. సంవత్సరాల తరబడి ఆధార్ కేంద్రం పని చేయ నప్పటికి పట్టించు కోకుండా ఇలా గేనా ప్రజలకు సేవలు అందిస్తారా అని ప్రశ్నిస్తున్నారు.ప్రజల సౌకర్యా ర్థం ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు అందించాలన్న దృక్పథంతో ఏర్పాటు చేసిన ఏ సేవలైన సక్రమంగా అందు తున్నాయా లేదా అనే విషయమును ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంది.అలా పర్య వేక్షించినప్పుడే సంబంధిత ఉద్యోగులు బాధ్యతా యుతంగా పనిచేస్తారు.లేనప్పుడు అవి మరమ్మ తులకు గురైనా తమకేందుకులే అని సంబంధిత సేవలకు సంబంధించి సాంకేతిక సమస్య లేదా మరమ్మతు లకు గురైనప్పుడు తమకేందుకులే అని ఉన్నతాధికారులకు ఒక మాట చెప్పి మౌనం వహిస్తారు.ఆధార్ కేంద్రం ద్వారా సేవలు అందుతు న్నాయా లేదా అనే విషయమును ఎప్పటి కప్పుడు పర్యవేక్షించినప్పు డు గరుగుబిల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం పనితీరు బాగానే ఉంటుంది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం పని చేయక పోయి నప్పటికీ సచివాలయం సిబ్బంది తమకేందుకులే అన్నట్లు ఉంటున్నా రు తప్ప మరమ్మత్తులు చేయించే విషయంపై ఏమాత్రం దృష్టి సారిం చడం లేదని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఆధార్ సేవలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తున్న ప్రజానీకానికి పనిచేయడం లేదన్న విషయం తెలు సుకుని తీవ్ర నిరాశతో వెను తిరుగుతున్నారు. అయినప్పటికీ ఇటు మండలాధి కారులకు గాని అటు సచివాలయం సిబ్బందికి చీమకుట్టి నట్లయినా లేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

మరమ్మతులకు గురైనప్పుడు తక్షణమే మరమ్మ తులు చేయించి సేవలు అందించ నప్పుడు ఆధార్ కేంద్రం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు.సంవత్సరం పై బడిఆధార్ కేంద్రం మూలకు చేరిన ప్పటికీ ఇక్కడ సేవలు అందుతు న్నాయా లేదా అనే విషయమును ఉన్నతాధి కారులు ఎందుకు పట్టించు కోవడంలేదని అంటున్నారు. గరుగుబిల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆదార్ కేంద్రం ద్వారా సేవలు అందించనప్పుడు ఎందుకు ఏర్పాటు చేశారని పలు వురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. ప్రస్తుతం గరుగుబిల్లి, పెద్దూరు, రావుపల్లి, గొట్టివలస, తదితర ప్రాంతాలకు చెందిన వారు ఆధార్ సేవలు నిమిత్తం ఉల్లిభద్ర, రావివలస, గ్రామ సచియాలకు వెళు తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం జరగాలి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతున్న రోడ్లు నిర్మాణం నాణ్యతతో కూడుకుని ఉండే విధంగా జిల్లా కలెక్టర్, సీతంపేట, పార్వతీపురం ఐటీడిఏ పిఓలు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు తాడంగి సాయి బాబు, పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం వీరు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో రోడ్డు నిర్మాణం లో నాణ్యత పై మీడియాలో వస్తన్న కదనాలపై అధికారులు స్పందించాలని అన్నారు. పాలకులు కాంట్రాక్టర్ లకు కొమ్ము కాస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేయొద్దని కోరారు. ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే నాణ్యమైన రోడ్లు నిర్మాణం జరుగుతుందని అన్నారు. నాసిరకం రోడ్లు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలి




**పాలకొండ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 16 రోజుల సమ్మె సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం సంఘంతో గత ప్రభుత్వంలో అధికారులు చేస్తున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నిరసన కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిరసన ధర్నా జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. సంజీవి, సహ కార్యదర్శి పడాల వేణు మాట్లాడారు. 60 సంవత్సరాల సందర్భంగా రిటైర్ అవుతున్న కార్మికులకు 75000 రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని పిల్లలకు ఉద్యోగం ఇస్తామని గత సమ్మె ముగింపులో అధికారులు యూనియన్ తో మినిట్స్ రాసుకున్నారని వాటికి జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డెత్ సిక్కు అయినవారి పిల్లల కు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని నేటికి అమలు చేయడం లేదని వెంటనే కౌన్సిల్ తీర్మానం చేసి మరణించిన అనారోగ్యాల పాలైన కార్మికుల కుటుంబాలకు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 62 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పురపాలక సంఘంలో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వయస్సు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ హామీలు అమలు చేయకుంటే భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేసే దాంట్లో యూనియన్ వెనుకడుగు వేయదని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పడాల వేణు, విమల, శ్రీదేవి, రఘు, సురేషు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన ఏవో



**సీతానగరం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్:** మండలంలోని కాశాపేట . అంటి పేట గ్రామాలలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినీష్ మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా వేసవిలో నువ్వు పంట నమోదుని పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 580 ఎకరాలలో నువ్వు పంట ను ఈ పంట నమోదు జరిగిందన్నారు అలాగే మిగతా రైతులు ఈ పంట నమోద చేసుకోవాలన్నారు ప్రతి రైతు రాబోయే ఖరీఫ్ చేసిన సంబంధించి ఈ పంట నమోదును చేసుకొని పంటలు ఇటువంటి సందేహంలో ఉన్న ఆయా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని అడిగి సందేహాలు తీర్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది జగదీష్ లావణ్య తదితరులు పాల్గొన్నారు

## మన ఇంటికి మన మిత్రను సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, ఎప్రిల్ 15, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర ప్రజలు సౌలభ్యం కోసం" మన ఇంటికి మన మిత్ర అనే "(వాట్సప్ గవరెనన్స్ ) కార్యక్రమం ప్రారంభిం చింది అని దీనిని మం డలంలోని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులంతా నేటి నుండి ప్రతి ఇంటికి వెళ్లి " మన ఇంటికి మనమిత్ర "కార్యక్రమం ద్వారా వారు పొందే సేవలపై అవగాహన కలిగించే అవగాహన కార్యక్రమం నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రజల చేతుల్లోనే ప్రభుత్వం.. అనే విధానం ద్వారా అన్ని రకాల పౌర సేవలను మనమిత్ర కార్యక్రమం ద్వారా మన మొబైల్ ఫోన్ లోనే 95523 00009 నెంబర్ కు వాట్సప్ లో మెసేజ్ చేయడం ద్వారాఅన్ని రకాల రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆరోగ్య కార్డు సేవలు, పోలీస్ శాఖ సేవలు, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన సేవలు, అన్నా క్యాంటీన్లో భోజనం టోకెన్లు బుక్ చేసుకునే సదుపాయం, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖకు సంబంధించిన సేవలు.. మరియు వివిధ రకాల ఇతర సేవలు పొందవచ్చు ను అని ఆయన అన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్):** విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ బి.శివ ప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం గునుపూరు కూడలి వద్ద విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలో తదితర వాటిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రోడ్డుపై నడిచేటప్పుడు వాహనాల మీద వెళ్లేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలకు ఎలా తోవ ఇవ్వాలో తెలుసుకోవాలని అన్నారు. అలాగే పట్టణ ప్రదేశాల్లో ముఖ్య కూడళ్ళు వద్ద ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే నిబంధనలను పరిశీలించాలని అన్నారు. పట్టణ ప్రదేశాల్లో ఎటువంటి ప్రమాదాలకు తాబేలు ఇవ్వకుండా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా మసులుకుంటే ఎటువంటి ప్రమాదాలకు తావివ్వకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తాగునీటి పథకాల క్లోరినేషన్ జరగాలి: కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా విస్తృత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వివిధ పత్రికల్లో తాగునీటి సమస్యపై వచ్చిన వార్తల పై జిల్లా కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా అధికారులు స్పష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని, తాగు నీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి పథకాలకు మెట్లు లేకపోతే తక్షణం మెట్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. తాగునీటి సమస్య ఏర్పడినప్పుడు వెంటనే పనులు చేపట్టాలని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ నిధులు మంజూరు కానుందని ఆయన పేర్కొన్నారు. పార్వతిపురం, సాలూరు మున్సిపాలిటీలు, వీరఘట్ట, సీతంపేట తదితర మండలాల నుండి తాగునీటి సమస్యపై వచ్చిన అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వేసవి దృష్ట్యా చలివేంద్రాలను అన్ని చోట్ల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. అవసరమైన అన్ని ప్రదేశాల్లో చలివేంద్రం ఉండాలని అన్నారు. ప్రజలు వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ వంటి ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాజు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా నుండి అందిన 50 లక్షల రూపాయల ప్రతిపాదనలు త్వరలో మంజూరుకు చర్యలు చేపడతామన్నారు.సీతంపేట మండలం మెట్టుగూడ వద్ద తాగునీటి పై వచ్చిన వార్తలకు తక్షణ స్పందించి లీకేజీని పునరుద్ధరించామని గ్రామీణ నీటి సరఫరా డి ఇ తెలిపారు. సాలూరు, పార్వతీపురం మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య ప్రస్తుతానికి లేదని, ఎప్పటికప్పుడు వాటిపై దృష్టి సారించి చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ నెట్వర్క్ అధికారి ఓ ప్రభాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రొచ్చని ఎస్ఐ బి గణేష్ తెలిపారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలోని ఆలయాల వద్ద మంగళవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మండలంలో మతపరమైన పవిత్ర స్థలాల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనిలో భాగంగా గ్రామంలో మూడు దేవాలయాల వద్ద ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మిగతా గ్రామాలలో దేవాలయాల వద్ద విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పతివాడ గోవిందరావు, పతివాడ పోతునాయుడు, పతివాడ వెంకన్న, పతివాడ త్రినాథ్, పతివాడ అప్పారావు, గొర్లి రమానాయుడు పాల్గొన్నారు.

## నేడు సామూహిక రాయభారం



**చీపురుపల్లి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్:** అక్రమంగా తొలగించిన కార్మికుల సమస్యల పై సామూహిక రాయ బారం 16 న నిర్వహిం చనున్నట్టు సీఐటియు నాయ కులు తెలిపారు. మండలంలోని కర్లాం గ్రామంలో శ్రీ వెంకట రామ పౌల్ట్రీస్ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 16న సామూహిక రాయబారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంగళవారం పట్టణంలో గోదపత్రిక విడుదల చేస్తూ విలేకరులతో వారు మాట్లాడారు. పౌల్ట్రీ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 8వ తేదీ నుంచి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజమాన్యం కనీసం పట్టించుకోకపోవడంతో ఇటువంటి కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు కార్మికులు వివరించారు. అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ డిసిఎల్ డైరెక్షన్ కు లోబడి విధులకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక యువకులకే 75 శాతం ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు కార్యాలయం వరకు సామూహిక రాయబారం (పాదయాత్ర) కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు వివరించారు. న్యాయ మైన సమస్యలు పరిష్కారానికై కార్మికులు చేస్తున్న ఈ పోరాటానికి ప్రజలు,, ప్రజా ప్రతినిధులు అందరూ మద్దతు తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టివి రమణ,, ఏ గౌరినాయుడు,, ఐ. గురునాయుడు,, టి. ఈశ్వరరావు,, సూరిబాబు,, గొల్లబాబు, కార్మికులు పాల్గొన్నారు.

## 17న ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**పాలకొండ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** నగర పంచాయతీలో ఏప్రిల్ 17న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ నిర్వహించబడుననీ కమిషనర్ తుమి జయరాం తెలియజేశారు. సదరు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చిన్న బాబు పాల్గొనున్నారు. కావున ప్రజలు గ్రీవెన్స్ వినియోగించుకుని సమస్యను పరిష్కరించుకోవలసిందిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తు చేసుకోవాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ లో వార్డు సచి వాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ అప్పలరాజు కోరారు. నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడారు. దరఖాస్తుదారులు కులం, ఆదాయం, రైస్ కార్డు, బ్యాంకు అకౌంట్ జెరాక్సు కాపీలతో సమీపంలోని సచివాలయాలలో ఆన్ లైన్లో మే 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్‌గా తారక్ నాథ్




**నెల్లిమర్ల, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్‌గా ఎ తారక్ నాథ్‌ని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తారక్ అమలాపురం పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉద్యోన్నతిపై నగరపంచాయతీ కమిషనర్ గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ కె అప్పలరాజు ఇటీవల విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా బదిలీపై వెళుతూ నెల్లిమర్ల నగరపంచాయతీ ఇన్చార్జిగా కమిషనర్ గా పనిచేస్తున్న విషయం విదితమే.

## అందరి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి




**గరుగుబిల్లి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవ సరమైన ప్రణాళికలను తయా రు చేయాలని నాగూరు ఎంపి టిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) అన్నారు.మండ ల పరిధిలోని నాగూరు గ్రామ పంచా యతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష ఆధ్వ ర్యంలో మంగళవారం గ్రామ సభను నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధా న్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషను కోరారు.అదే విధముగా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం వేతన దారు లకు పూర్తిస్థాయిలో పనులు కల్పించాలని ఉపాధి హామీ పథకం సిబ్బం దికి సూచించారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష మాట్లాడుతూ అందరి ఆమోదముతో గ్రామాభి వృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలో సమస్యలను పూర్తి స్థాయిలో పరి ష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టామ న్నారు.ప్రజలు త్రాగునీటికి ఇబ్బందు లకు గురికాకుండా ఉండేలా మంచి నీటి బోరుబావులను పూర్తిస్థాయిలో మెరుగుపరిచామని సర్పంచ్ శిరీష వెల్లడించారు.మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేం దుకు ఇటీవల క్రాష్ ప్రోగ్రామును నిర్వహించి మంచినీటి బోరు బావుల ను మెరుగుపరచడం జరిగిందన్నా రు.ఈకార్యక్రమ%శీ%లో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు,పంచా యతీ కార్యదర్శి ఎస్ సంధ్య, కేతిరెడ్డి అచ్యుతరావు,తదితరులు పాల్గొన్నా రు.

## మైనారిటీల అణిచివేతకు కేంద్రం కుట్ర



**నెల్లిమర్ల, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** మైనారిటీల అణిచివేతకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్ల మెంటులో ప్రవేశపెడుతోందని కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నియో జకవర్గ ఇంచార్జ్ గంటా సత్య నారాయణ అన్నారు. నెల్లిమర్లలో మంగళవారం ఆయన విలేక రులతో మాట్లాడారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను పూర్తిగా హరిం చడమే బిల్లు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి, బోర్డు ఆస్తులను అన్యాక్రాంతం చేయడానికే కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని ఆరో పించారు. బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయని చెప్పారు. ముస్లిం సోదరులకు మద్దతుగా జిల్లా కేంద్రం విజయనగరంలో బుధవారం నిర్వహించే ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన




**బాడంగి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** రైతులంతా ప్రకృతి వ్యవసాయం చేయ డం ద్వారా తక్కువ పెట్టు బడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడి సా ధించ వచ్చునని నవధా న్యాలు సాగు చేయడం ద్వారా భూమి సారవంతం అవుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం టి తులసి ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ లక్ష్మి తదితర ప్రజాప్రతినిధుల సమక్షంలో మంగళవారం బొత్సవాని వలస గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రకృతి వ్యవసాయం ద్వారా బహుళ పంటలు రైతులంతా సాగు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలుని అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఐ సి ఆర్ పి ఎస్ భవాని గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారణే ప్రభుత్వ ధ్యేయం



**పార్వతీపురం , ఏప్రిల్ 15,మేజర్ న్యూస్:** గర్భిణీలు, బాలింతల్లో రక్త హీనత నివారణే ప్రభుత్వ ధ్యేయమని సూపెర్వైజర్ బంగారమ్మ అన్నారు. ఈమేరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారము ను గర్భిణీలు బాలింతలు విధిగా తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. మండల లోని డోకిశీల అంగన్వాడీ కేంద్రం లో మంగళవారం పోషకహర వారోత్సవాలు సూపెర్వైసోర్ పి. బంగారమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని అనంతరం ఆమె మాట్లాడుతూ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు మేరకు గర్భిణీలు బాలింతల కు పోషకాహారం పై మరింత అవగా హన కల్పించాలని అంగన్వాడి వర్కర్సుసూచించారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో కాయగూరలు, ఆకుకూరలు, పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతినెల 5వ తేదీన తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రీస్కూల్ నిర్వహణపై అవగాహన కల్పిం చాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం ప్రాణానికే ప్రమాదం




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్):** మత్తు పదార్థాల వినియోగం ప్రాణాలకే ప్రమాదమని, మత్తు పదార్థాలు ఎవ్వరు ఉపయోగించకూడదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.శ్రీవరం అన్నారు. డి ఎఫ్ ఏ పి లో భాగముగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఒ రామయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో, మత్తు పదార్థాల వినియోగం నిషేధం పై ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులు గుమ్మలక్ష్మీపురం పుర వీధులలో నినాదాలు చేస్తూ ఎల్విన్ పేట కూడలి చేరుకున్నారు. అక్కడ మానవహారం చేసి మత్తు పదార్థాల వినియోగించరాదని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ నినాదాలు చేసారు. కాసేపు ట్రాఫిక్ కి అంతరాయం కలిగినా అనేకమంది మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలు పై అవగాహన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏసీ కో ఆర్డినేటర్ వి. కల్పన, తులసి, కృష్ణారావు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం



**పాలకొండ, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్):** పట్టణంలో ముదునూరు వారి వీధిలో గల శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం స్వామి వారి పట్టా భిషేకంను ఘనంగా నిర్వహిం చారు. శ్రీశ్రీశ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో మంగళవారం నాడు శ్రీరాముని సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించబడింది. గత వారం రోజులుగా కొనసాగిన శ్రీరామ కల్యాణోత్సవాలలో భాగంగా, చివరి రోజైన నేడు స్వామివారికి పుష్పాభిషేకంతో మహోత్సవం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా పాంచరాత్ర ఆగమ శాస్త్ర పండితులు శ్రీ సూరిబాబు గారు పట్టాభిషేక మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరిస్తూ, శ్రీరాముని రాజ్యాభిషేక ఘట్టంలో నిగూఢమైన ధార్మిక సందేశాలను వివరించారు. అనంతరం భక్తులు స్వామివారి పుష్పాభిషేక సేవను తిలకించి, ఆధ్యాత్మికానందంలో లీనమయ్యారు. పట్టాభిషేకానంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించబడింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ పరిసరాలను పవిత్రతతో నింపారు. ఈ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు పెదలి వెంకటరమణాచార్యులు, సీతారాంజీ, లక్ష్మన నాచార్యులు, గోపినాధచార్యులు నిర్వహించారు. దేవదాయ దర్మదాయ భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ ప్రత్యేక మహోత్సవం పాలకొండలో భక్తుల మనస్సులను అలరించిన ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలిచింది.

## తొక్కుదువలస గ్రామానికి తీరనున్న తాగునీటి కష్టాలు



**పార్వతీపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం ,పార్వతీపురం మన్యం జిల్లా, గంగాపురం పంచాయతీ, తొక్కుడు వలస గ్రామం లో నీటి కష్టాలు తీరానున్నాయని సి పి యం పార్టీ నాయకులు పి రాము అన్నారు. ఇటీవలే కలెక్టర్ కి గ్రీవెన్స్ లో నీరు గ్రామంలో బాగో లేదని సిపిఎం పార్టీ నాయకులు పి రాము, మెల్లిక రాము, కద్రక చిరంజీవి గ్రామ ప్రజలందరం కలిసి వెళ్ళాము. చెప్పిన వెంటనే కింద స్థాయి అధికారులు అందరూ వెళ్లి నీరు సమస్య పరిష్కారం చేయాలని చెప్పిన వెంటనే పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్ అధికారులందరూ గ్రామంలోకి వచ్చి సమస్య పరిష్కారం చేస్తామని చెప్పినట్లే ఈరోజు బోరు వేయడం జరిగినది. కలెక్టర్ మా నీరు సమస్య పరిష్కారం చేసినందుకు గ్రామ ప్రజలందరం ధన్యవాద ములు తెలుపుతున్నామని తొక్కుడు వలస గ్రామ ప్రజలు తెలిపారు.

## జిల్లా జడ్జి కళ్యాణ చక్రవర్తి సేవలను కొనియాడిన ఎస్పీ



**పార్వతీపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లాలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పని చేస్తూ ఇటీవల గుంటూరు జిల్లాకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా బదిలీ అయిన బి.కళ్యాణ చక్రవర్తి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి జిల్లా కోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి, పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు శాఖకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపి, జ్ఞాపికను బహూకరించారు. జిల్లాలో పని చేసిన కాలంలో పోలీసుశాఖతో సమన్వయంతో పని చేస్తూ, మంచి సహకారాన్ని అందించారని ఆయన సేవలను జిల్లా ఎస్పీ కొని యాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో నూతనంగా బదిలీ అయిన గుంటూరు జిల్లాలో కూడా సమర్ధవంతంగా పని చేసి, న్యాయశాఖ ప్రతిష్టను మరింతగా ఇనుమటింప జేయాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆకాంక్షించారు




## డ్వాక్రా మహిళ సంఘాలకు కనీస అక్షర జ్ఞానం కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళా సంఘాలకు కనీస అక్షర జ్ఞానం పొంది ఉండాలని,జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద శిక్షణ పొందే వారికి కనీస అక్షర జ్ఞానం ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం క్రింద చదవడం, రాయడం, పుస్తకాలు నిర్వహణ, ప్రయాణ సమయంలో అసౌకర్యానికి గురికాకుండా ఉండటం, ఫోన్ లో వచ్చే సమాచారం అర్థం చేసుకోవడం వంటి కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. ఉల్లాస్ మొదటి దశలో గతంలో 23,944 మంది అక్షరాస్యులు అయ్యారని చెప్పారు. ప్రస్తుత దశలో 25,579 మంది నిరక్షరాస్యుల్ని ఇందులో చేర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు. మే 5వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిరక్షరాస్యులకు బోధనా తరగతులు ప్రారంభం అవుతుందని అన్నారు. ఇందులో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను ముందుగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు డ్వాక్రా సంఘాల సభ్యుల్లో చదువుకున్న వారిని బోధించడానికి వాలంటీర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు. ఒకరు పదిమందికి మాత్రమే చెప్పే విధంగా తరగతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి వైకుంఠ రావు మాట్లాడుతూ ఈనెల 16 నుండి 24వ తేదీ వరకు నిరక్షరాస్యుల సర్వే జరుగుతుందని చెప్పారు. 29వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వెలుగు ఏపీఎంలతో అవగాహన సమావేశం జరుగుతుందని, మే రెండవ తేదీన గ్రామస్థాయిలో సమావేశం జరుగుతుందని చెప్పారు. బోధనా తరగతులు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు జరుగుతుందని ఆయన చెప్పారు. తరగతులు అంగన్వాడీ కేంద్రాలు, సామాజిక భవనాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు కార్యక్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పంచాయితీ కార్యదర్శులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి కనకదుర్గ, జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ తేజేశ్వరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వివిధ శాఖల సమన్వయంతో పురోగతిని సాధించాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** వివిధ శాఖల సమన్వయంతో పురోగతిని సాధించి మండలాలను అభివృద్ధి పథంలో నడిపించాలని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. సుధారాణి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలాధికారితో మాట్లాడుతూ అన్ని శాఖల మండలాభివృద్ధికి తోడ్పాటు అందించి మండలానికి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. గృహ నిర్మాణ శాఖలో ఎన్ని గృహాలు నిర్మాణాలు పూర్తి అయ్యాయి, పూర్తి అవ్వవలసినవి అన్నీ ఇంతవరకు మొదలుపెట్టడం ఎన్ని వాటిపై పురోగతి ఏమిటి సమీక్షించారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ ఏపీవో తో మాట్లాడుతూ మండలంలో గ్రామీణ ఉపాధి హామీలో ఎంతమంది ఉన్నారు, వారికి సక్రమంగా వేతనంలో అందుతున్నాయా లేవా, సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎన్ని పనులను గుర్తించారు. అవి ఏ విధమైన పనులు వాటి పురోగతిపై తెలుసుకున్నారు. అలాగే విద్యాశాఖ అధికారి తో మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం గాను బడి పిల్లలను బడిలో చేర్పించాలని అలాగే వారికి మౌలికలపై కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే అలాగే వెలుగు ఏ పీఎం బలగ సన్నీ బాబుతో మాట్లాడుతూ మహిళా సంఘాలకు రుణాలు ఎంతవరకు ఇచ్చారు వాటి వసూలు పై పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలలో చేయోతులందించి ఆర్థిక అభివృద్ధిని సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐ సి డి ఎస్ పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి హౌసింగ్ ఏఈ, ఉపాధి హామీ ఏపీవో, ఐ సి డి ఎస్ సి డి పి ఓ, వెలుగు ఏపిఎం, విద్యాశాఖ అధికారి, యు పి ఆర్ డి తదితరులు పాల్గొన్నారు.

## పిండమార్పిడి పద్ధతి ద్వారా పశువుల అభివృద్ధికి చర్యలు



**రామభద్రపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** పశువుల్లో పిండమార్పిడి విధానం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్ర ముఖ్య కార్య నిర్వహణాధికారి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో మంగళవారం పిండ బదిలీ పద్ధతి ద్వారా ఉత్తరాంధ్రాలోనే మొదటి గిరి జాతి ఆవు దూడను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరంలో 350 పశువులకు పిండ బదిలీ ప్రక్రియలకు 40 మందికి శిక్షణ ఇప్పించామని తెలిపారు. ముఖ్యంగా మేలుజాతి దూడను ప్రత్యేకించి ఆడదూడలను ఈ పద్ధతి ద్వారా పొందడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది 1500 పశువులకు ఈ పిండమార్పిడి విధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఒక జాతి అభివృద్ధికి కృత్రిమ గర్భధారణ ద్వారా 6 నుంచి 7 ఈతలో సుమారు 10 సంవత్సరాల కాలవ్యవధి పడుతుందని, అదే ఈ పిండ బదిలీ ద్వారా ఒక్క సంవత్సరంలోనే మేలుజాతి దూడను పొందవచ్చునని తెలిపారు. ఈ ప్రక్రియపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని ఈ ప్రక్రియ చేపడతామని తెలిపారు. దీని కోసం పశువైద్య సిబ్బందికి కూడా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. అనంతరం పాడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వైవి.రమణ, డీఎల్డీఏ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ, ఉప సంచాలక లు డాక్టర్ దామోదరరావు, సహాయ సంచాలకులు విష్ణు, ఆరికతోట పశువైద్యాధికారి డాక్టర్ సురేష్, పశువైద్యాధికారులు శ్రీనివాస్, జగదీష్లు పాల్గొన్నారు.

## పాత రేగ తప్పిడుగుళ్ళ గురువు ఆకస్మికంగా మృతి



**రామభద్రపురం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పాతరేగ తప్పిడు గుళ్ళు గురువు గుడుపూరు పైడితల్లి అకస్మాకంగా ఈరోజు తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు సంస్కృత రంగంలో తప్పిడు గుళ్ళ పల్లె ప్రాంతంలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్న ఈ రంగంలో ఉత్తర ఆంధ్ర జిల్లాలో మంచి పేరు గల గుడుపూరు పైడితల్లి గురువుగారు మృతి చెందిన పట్ల యాదవ కులస్తులు కన్నీటి పర్వతమయ్యారు ఈయనచిన్నప్పటి నుంచి ఈ కళా రంగంపై ఎక్కువ మక్కువ చూపుతూ ఎందరో శిష్యులుగా అభివృద్ధి చేసి అందరు మనల్ని పొందారు ఈయన మృతి చెందడం తో దీని యొక్క శిష్యులు గురువులు అనేకమంది వచ్చి సంతాపం వ్యక్తం చేశారు ఈయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆధ్వర్యంలో మంగళ వారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈమేరకు ప్రభుత్వ పాఠ శాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి తవిటినాయుడు, బొంతాడ జానకిలు గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి తవిటి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దన్నారు. ఈమేరకు ప్రభుత్వ పాఠ శాలలో పిల్లలను చేర్పించాలని పేర్కొన్నారు.

## పోషన్ పక్వడాలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన



**లక్కవరపుకోట ఏప్రిల్ 15: మేజర్ న్యూస్:** పోషన్ పక్వడా కార్యక్రమములో భాగంగా మంగళవారం ఎనిమిదవరోజూ రంగరాయపురం గ్రామము లోని అంగన్వాడీ ఒకటి కేంద్రం పరిధిలో గల పిల్లల గృహ సందర్శన చేసి పౌస్టికాహారము పై ఆయా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రములో సూపర్వైసర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువల గల ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలి ఆహారాన్ని పిల్లలకు ఎలా అందించాలి అనే విసయాలను సూపర్ వైసర్ తల్లులకు వివరించారు పౌష్టికాహార లోపం వలనే పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని చిన్నప్పటి నుంచి మంచి ఆహారాన్ని అందిస్తే వారిలో శారీరక మానసిక ఎదుగుదల బాగుంటుంది అని బాగ్య లక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమము లో అంగన్వాడీ కార్యకర్త గేదెల శేషుకుమారి పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం చూతం రారండి.!



**మెరకముడిదాం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** మండలం లో గల గర్భాం రామమందిరం వద్ద మంగళవారం సాయింత్రం శ్రీ సీతా రామ కల్యాణం ను కన్నుల పండుగ గా నిర్వహించారు. రామ నవమి కార్యక్రమం ను పురస్కరించుకొని గర్భా గ్రామం చెల్లూరు నారాయణరావు ప్రవళిక దంపతులచే సీతారాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు అరవెల్లి హరిబాబు నవీన్ లు మంత్రోచ్చారణల నడుమ స్వామి వారి కళ్యాణం కన్ను ల పండగా జరిగింది. సీతారాముల నామస్మరణతో కల్యాణ వేదిక మారు మోగింది. ఈ కార్యక్రమం లో నారాయణరావు కుటుంభ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మే 20వ తేదీలోగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తు చేసుకోవాలి



**బాడంగి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** మండలంలోని అర్హులైన వారంతా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ లో వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన దరఖాస్తుదారులు కులం, ఆదాయం, రైస్ కార్డు, బ్యాంకు అకౌంట్ జెరాక్సు కాపీలతో సమీపంలోని సచివాలయాలలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 ప్రకారం అర్హులైన ఎస్సీ అభ్యర్థులు https://apobmms. apcfss.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొనవలనని ఆయన అన్నారు షెడ్యూల్ కులములు అయిఉండి అర్హత 21 నుండి 45 సంవత్సరములు లోపు వయస్సు కలిగి ఉండాలి అని ఆయన అన్నారు ఈనెల 11వ తేదీ నుండి వచ్చేనెల 20వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు స్కీమ్ వివరములు యూనిట్లు వలు ఆన్లైన్లో పొందుపరిచారు అని ఆయన తెలిపారు.

## పారాదిలో అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం



**బొబ్బిలి, ఏప్రిల్ 15: మేజర్ న్యూస్:** మండ లం లోని పారాది అంగ న్వాడీ సెంటర్ లో పోషన్ పక్వాడ్ కార్యక్రమం సోమ వారం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో గర్భిణీ స్త్రీలకు సీమంతా కార్యక్రమం తల్లులకు మీటింగ్ పెట్టి వివిధ అంశాల గురించి చెప్పటమైనది. చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు ప్రదర్శించించడం అయినది. ఈ కార్యక్రమమునకు పారాది సెక్టార్ అంగన్వాడి వర్కర్స్ అందరూ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఎక్స్ సర్పంచ్ భాస్కర రావు, ఆయా తల్లులు, సెక్టార్ సూపర్వైజర్లు ఎం సుబ్బలక్ష్మి, మహిళా పోలీస్, స్కూల్ హెచ్ఎం, స్కూల్ టీచర్స్ హాజరయ్యారు.

## అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ విజేతను అభినందించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి ఏప్రిల్ 15: మేజర్ న్యూస్:** అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగు విజేతగా నిలిచిన దీసరి భానుప్రసాద్ ను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) సన్మానించారు. ఈ నెల 4 నుంచి 7వ తేదీలలో నేపాల్ లోని ఎస్ బి కె యఫ్ ఇంటర్నేషనల్ గేమ్స్ లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. 83 - 220 కేజీల విభాగ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన మంగళవారం బొబ్బిలి కోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడాకారుడిని అభినందించి సన్మానించారు. భానుప్రసాద్ తల్లిదండ్రులు బొబ్బిలి పట్టణం గొల్ల వీధికి చెందిన సాధారణ కుటుంబం చెందినవారు. గత నెల స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) క్రీడాకారుడిని ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల చెక్కును అందజేశారు. ఈయన పట్టణం లో మై జిమ్ కోచ్ కేతిరెడ్డి సాయివరుణ్, శంబంగి పురుషోత్తం నేతృత్వంలో శిక్షణ పొందారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ఆట ప్రదర్శనతో దేశానికి అపారమైన కీర్తిని ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న క్రీడాకారుడు భానుప్రసాద్ అని కొనియాడారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతో పాటుగా క్రీడలలోనూ రాణించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం మై జిమ్ కి చెందిన కేతిరెడ్డి సాయివరుణ్, శంబంగి పురుషోత్తం, ముగడ శంకర్ యాదవ్ తంగుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:** మండలంలోని కామునాయుడుపేట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు తెదేపా నాయకులు పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు రూ. 12 వేల నగదును నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యనిర్వాహక అధ్యక్షులు చిన్ననాయుడు, కార్యదర్శి తమ్మి నాయుడు, మండల తెదేపా అధ్యక్షులు శంకర్రావు, ప్రసాదరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## హౌసింగ్ లేఔట్‌ను పరిశీలించిన ప్రత్యేక అధికారి



**సీతానగరం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్:** మండలంలోని కాశాపేట గ్రామం వద్ద ఉన్న హౌసింగ్ లేఔట్ ను మండల ప్రత్యేక అధికారి డి రాజేశ్వరి మంగళవారం పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు స్థాయిని పరిశీలించి ఆయా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు అనంతరం సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు అలాగే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జె ప్రసన్ కుమార్ . ఈవో పీఆర్డి కేకే కుమార్ వర్మ. శ్రీనివాసరావు. ఎండిఓ పి త్రివిక్రమారావు తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా మంత్రి చెంతన ఆంధ్రా ఆణిముత్యం తనూజ.!

### గర్భాం మోడల్ స్కూల్ విద్యార్థిని విజయం
### విద్యార్థి లోకానికి ఆదర్శం.!
### విద్యామంత్రి నారా లోకేష్ అభినందనలు
### మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష
### భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్న మంత్రి
### ప్రభుత్వ ప్రోత్సాహంపై భరోసా
### లోకేష్ స్పందనపై
### తనూజ, తల్లిదండ్రులు సంతోషం



మెరకముడిదాం ఏప్రిల్14 మేజర్ న్యూస్.మొన్నటి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి స్వగ్రామం గర్భా గ్రామాన్ని, ఇక్కడి ఆదర్శ పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్ళిన చదువుల సరస్వతి "తాడ్డి తనూజ"ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించడంపై మండల వాసుల ఆనందానికి అవధుల్లేకుండా ఉంది. బైపీసీ విద్యార్థిని తనూజ 1000 మార్కులకుగాను 987 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. అసాధారణ ప్రతిభతో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మట్టిలో మాణిక్యం, చదువుల తల్లి తనూజను మంత్రి లోకేష్ మంగళవారం అమరావతిలో అభినందించి చదువులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. తదుపరి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని భరోసా ఇచ్చారు. కుమార్తె సాధించిన ఈ అసాధారణ విజయంలో తనూజ తల్లిదండ్రుల కృషిని కూడా లోకేష్ కొనియాడారు. సాక్షాత్తూ విద్యామంత్రి లోకేష్ నుంచి అభినందనలు అందుకోవడంపై తనూజ, ఆమె తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఏదేమైనప్పటికీ, మారుమూల గ్రామానికి చెందిన తనూజ సాధించిన విజయం ఒక్క తనూజా విజయమే కాకుండా,రాబోయే బావి తరాలు విద్యార్థిని, విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని స్థానికులు ఆనందంగా చెబుతున్నారు. ఒక మారుమూల మండలం లో గల గర్భాం మోడల్ స్కూల్ ను రాష్ట్ర పటం లో నిలబెట్టిన తనూజా మరిందరికి స్ఫూర్తి దాయకం గా నిలవాలని కోరుకుందాం..తమ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో మార్మోగేలా చేసిన తనూజ మా ఊరి బిడ్డ అని రాష్ట్ర స్థాయి లో సగర్వంగా చెప్పుకుంటున్నామని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తనూజా మా పాఠశాలకు స్ఫూర్తి దాయకం:ప్రిన్సిపాల్.!

ఇదిలా ఉండగా మా అదర్శ పాఠశాలలో చదువుకున్న తాడ్డి. తనూజా మా పాఠశాలకు స్ఫూర్తి దాయకం గా నిలిచిందని అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివియస్ అరుణ అన్నారు. పాఠశాల సహచర ఉపాధ్యాయులు కృషి, అకుంఠిత దీక్ష,,పట్టుదల కూడా తంజుజా ఇంతటి విజయానికి కారణమని అన్నారు.

ఆదర్శ పాఠశాలకు రుణపడి ఉంటాను: తనూజ.!

ఒక సాదారణ కుటుంబంలో పుట్టిన నాకు ఈ రోజూ ఈ పేరు, ప్రఖ్యాతలు రావడానికి నన్ను వెనుకుండి ప్రోత్స హించిన నా తల్లి, తండ్రులకు, ముందుండి మనో బలాన్ని అందించి నా ఎదుగు దలకు కారణమయిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ మేడం కు పాఠశాల ఉపాధ్యాయులకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు విజేత" తనూజా" కృతజ్ఞతలు తెలియ జేసింది.




## పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటు కరుణ ఆపాలని డిమాండ్

అక్కయ్యపాలెం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్

పోర్ట్ ఆస్పటల్ ప్రైవేటీకరణ ఆపాలని సొంత నిధులతో అభివృద్ధి చేయాలని 197 వ రోజు నిరసన దీక్షలకు 40 వేల మంది ఆరోగ్యాలను వ్యాపారం చేయాలని మోడీ ప్రభుత్వం ఒక ఆలోచన నిర్మించుకోవాలి వ్యాపారం చేయడం అంటే లాభాలు సంపాదించడం మొన్న జరిగిన ఘటనలో పోర్ట్ స్టేడియం స్థలంలోనే సిమ్మింగ్ పూల్ లో ప్రైవేటు వాళ్లను నడపడం వల్ల ఒక అబ్బాయి చనిపోయాడు. రేపు ఇదే హాస్పిటల్ ప్రైవేటు వారికీ ఇస్తే ఎంతమంది చనిపోతారో తెలియదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాల్ని కాపాడే విధంగా హాస్పిటల్లో ప్రైవేటీకరణ ఆపాలి సోంత నిధులతో నడపాలని కోరారు. గత 197రోజులుగా పోరాడుతున్న మీకు మా పూర్తి మద్దతు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మీకు సంఘీభావ కార్యక్రమాలు చేస్తాం.

## కోర్టుకు హాజరైన జిల్లా అధ్యక్షులు కలమట.



కొత్తూరు ఏప్రిల్ 15(మేజర్ న్యూస్) కొత్తూరు జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు కు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, ఆయన తనయుడు రాష్ట్ర పార్టీ కార్యదర్శి కలమట సాగర్ మంగళవారం హాజరయ్యారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు పై వ్యతిరేకిస్తూ చేసిన పోరాటాలు వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులపై తండ్రీ తనయుడు కోర్టుకు హాజరయ్యారు.ఆయన తో పాటు కేసులో అరెస్ట్ చేసిన ఆయన అనుచరులు కూడ కోర్టు కు హాజరయ్యారు.

## జిల్లాలో 857 చలివేంద్రాలు ఏర్పాటు



శ్రీకాకుళం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: జిల్లాలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు మొత్తం 857 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 912 గ్రామ పంచాయతీల్లో ఈ చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.సర్వే ప్రకారం, ఈ చలివేంద్రాలలో 137 ప్రభుత్వ శాఖల ద్వారా, 693 స్థానిక సంస్థల ద్వారా, 27 స్వచ్ఛంద సంస్థలు, ఇతరుల ద్వారా ఏర్పాట్లు చేస్తున్నారు. జలుమురు (40), కంచిలి (42), బుర్జా (34) వంటి మండలాల్లో అధిక సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గమనార్హం.కలెక్టర్ ఆదేశాలతో ప్రతి మండలానికి ప్రత్యేక మానిటరింగ్ అధికారులు నియమించి, చలివేంద్రాల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. తాగునీరు, నీటి కూలర్లు, శీతల నీటి ఏర్పాట్లు, నీటి డబ్బాలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. వేసవిలో పౌరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండానే తాగునీటి అందుబాటును నిర్ధారించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

కొత్తూరు ఏప్రిల్ 15(మేజర్ న్యూస్) మండల కేంద్రమైన కొత్తూరు మేదర వీధికి చెందిన అరిక గడ్డెయ్య( 47) అనే వ్యక్తి చెరువులో పడి మృతి చెందినట్లు పిర్యాదు వచ్చినట్లు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అహమ్మద్ అమీర్ అలీ తెలియ జేశారు.ఈ నెల పదమూడవ తేదిన బహిర్భుమికి వెళు న్నట్లు చెప్పి ఆతర్వాత ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటి నుండి కన్పించక పోవడం తో కుటుంబ సభ్యులు వెతికినా ప్రయోజనం లేకపోయిందని వెల్లడించారు.సోమవారం చెరువులో మృతదేహం పడి ఉండడం స్థానికులు గడ్డెయ్య మృతదేహంగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించ గా పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవ పంచనామా చేసి శవాన్ని పోస్టుమార్టం కు తరలించనున్నట్లు తెలియ జేశారు.

## గురుకులం లో వరల్డ్ ఆర్ట్ డే




కంచిలి ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్) కంచిలి మండల కేంద్రం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ నందు మంగళవారం డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ సంస్థ అధినేత ఫౌండర్ శ్రీ. పి. రమేష్ గారు 12 వ ఆల్ ఇండియా చిల్డ్రన్ అండ్ యూత్ ఆర్ట్ కాంపిటీషన్ మరియు ఎగ్జిబిషన్ ఈనెల 5వ తారీఖున స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడలో నిర్వహించారు జాతీయస్థాయిలో విద్యార్థుల ఆర్ట్ పెయింటింగ్స్ దానిలో కంచిలి లో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు 11 మంది విద్యార్థులకు బంగారు పథకాలు కైవసం చేసుకున్నారు మరియు సర్టిఫికెట్ పొందారు. పదిమంది విద్యార్థులు వెండి పథకాలు కైవసం చేసుకున్నారు మరియు సర్టిఫికెట్ పొందారు. 80 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. ఈ విద్యార్థులందరికీ పాఠశాల కళాశాల ప్రధానాచార్యులు వారు గౌరవనీయులు శ్రీ బమ్మిడి అప్పారావు గారు చేతుల మీదుగా విద్యార్థులకు ఈరోజు వరల్డ్ ఆర్ట్ డే సందర్భంగా అందజేయడం జరిగినది మరియు ఈ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా కళాశాల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గౌరవనీయులు శ్రీ డి. మల్లికార్జున రావు గారు మరియు పైల గణపతి రావు గారు తదితర సీనియర్ ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ప్రిన్సిపాల్ కు ఆర్ట్ ఉపాధ్యాయుడు డిక్కల మన్మధరావు కు జాతీయ బాల ఉత్తమ చిత్రకళ అవార్డు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు మరియు సర్టిఫికెట్ అందజేశారు ప్రిన్సిపాల్ గారు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు అందరూ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది గౌరవనీయులు శ్రీ గేదెల జయరామ్ గారు సూపర్డెంట్ గారు చేతుల మీదుగా విద్యార్థులకు బహుకరించడం జరిగింది. అందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నర్సిపురం బస్ షెల్టర్ కు మోక్షం.



నందిగాం: ఏప్రియల్ 15.సూర్య : మేజర్ న్యూస్

గత14 సంవత్సరాలు గా అసంపూర్తిగా వున్న నర్షిపురం జంక్షన్ (జాతీయ రహదారి)లో ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనం మొన్న మంత్రి ఆచ్చన్నాయుడు పర్యటన తో మోక్షం వచ్చింది. నిత్యం రద్దీగా ఉండే నర్సీపురం కూడలి ప్రయాణీకులు కి నీడ లేక చాలా అవస్థలు పడ్డారు. గత ప్రభుత్వం లో చాలా మంది పెద్దలుకు విన్నవించుకున్నా పట్టించు కునే నాథుడు లే రు . మంత్రి గారికి విన్నవించుకున్న వెంటనే సంబంధిత అధికారులు కు చెప్పి నిధులు కేటాయించి తక్షణమే పనులు ప్రారంభించటం తో పరిసర గ్రామ ప్రజలు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేశారు.

## జూనియర్ రెడ్ క్రాస్ విభాగం ఏర్పాటు ప్రథమ చికిత్స పై అవగాహన



శ్రీకాకుళం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీకాకుళం జిల్లా శాఖ వారు, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు స్థానిక సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో జూనియర్ రెడ్ క్రాస్ విభాగం ప్రారంభించి మరియు జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ కు ప్రథమ చికిత్స పై మరియు సిపిఆర్ పై తన కార్యక్రమం చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, పి.జగన్మోహన్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ప్రభావతి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు.జూనియర్ రెడ్ క్రాస్ ద్వారా చేయవలసిన కార్యక్రమాల మరియు ఆవశ్యకత, అలాగే ప్రథమ చికిత్సలో ఉన్న సిపిఆర్, రికవరీ, యాంటీషాక్, ఎలక్ట్రికల్ షాక్, స్నేక్ బైట్ హార్ట్ ఎటాక్ తదితర అంశాల్లో ప్రథమ చికిత్స చేసి ఎలా బ్రతికించాలో జిల్లా రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ శిక్షణ విద్యార్థులకు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ ను ఉద్దేశించి నేటి కాలం విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవకు ముందుండాలని మరియు ప్రథమ చికిత్స నేర్చుకుని, రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని సేవలు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్స్ పి.రామకృష్ణ మాస్టర్, ఈ రమాదేవి మేడం, రెడ్ క్రాస్ స్టాఫ్, ఉమా శంకర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నా

## ఓటర్లు జాబితా తయారీ చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశం



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: తహశీల్దారు వారి కార్యాలయం, శ్రీకాకుళం నందు ఓటర్ల నమోదు అధికారి, నెం.5 శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం, రెవిన్యూ డివిజనల్ అధికారిణి కె. సాయి ప్రత్యూష అధ్యక్షతన శ్రీకాకుళం నియోజకవర్గంలో వున్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఎన్నికల సంఘ%శీ% వారి ఆదేశాలు ప్రకారం ప్రతి నెల జరుగుతున్న అన్ని రాజకీయ పార్టీల సమావేశం లో మంచి ఓటర్లు జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీల వారు తగు సూచనలు, సలహాలు ఇవ్వవలిసినదిగా తెలియచేసినారు. ఈ సమావేశం లో ఓటర్లు జాబితా లో వున్న మరణించిన, వివాహం జరిగిన ఓటర్లు తొలిగించుటకు చర్యలు తీసికోవలిసినదిగా అన్ని రాజకీయ పార్టీ ల వారు తెలియచేసి వున్నారు. అలాగే ఒక్కే %జూ×జ% కార్డుతో ఒక్క వ్యక్తి కి రొండు ఓట్లు వున్న మొత్తం జాబితా 171 ను అన్ని రాజకీయ పార్టీల వారికి సమావేశం లో ఇవ్వడం జరిగిందిఈ సమావేశంలో శ్రీకాకుళం తహసిల్దార్ ఎస్. గణపతి రావు, శ్రీకాకుళం ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ జి. కె. శ్రీనివాసరావు, తహసీల్దార్, గార తాసిల్దార్ పద్మావతి, మాదారపు వెంకటేష్ - టీడీపీ, కుమారి - కాంగ్రెస్, ఏ.శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి ,ఆర్ .పురుషోత్తం - బిజెపి పాల్గొన్నారు.

# పోలీసులపై అనుచిత వ్యాఖ్యల చేసిన జగన్ పై కేసు నమోదు చేయాలి.

### తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్.

పలాస,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్.మాజీ సిఎం,వైసీపీ అధినేత,పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిని ప్రజలు దూరం చేసినప్పటికీ అతనిలో బుద్ధి రాలేదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి వి రామ్ మండి పడ్డారు.పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసులనే అతి దారుణంగా దూషించడం ఎంత మాత్రం సరికాదన్నారు.పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతామని చెప్పడాన్ని బట్టి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.ఈ నేపథ్యంలోనే తాను గాజువాక పోలీస్ స్టేషన్ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఫిర్యాదు చేయగా.. పోలీసులు కూడా రసీదును ఇచ్చారన్నారు.అయితే తనకు కావలసింది రసీదు మాత్రమే కాదని.. వైయస్ జగన్ పై ఎఫ్ ఐ ఆర్ తెరవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి సీదరి అప్పలరాజు అక్రమాలు అన్ని ఇన్ని కావన్నారు.ముఖ్యంగా విశాఖపట్నం రాజధాని అవుతుందనే భ్రమను ఉత్తరాంధ్ర ప్రజలలో కల్పించారన్నారు.ఈ నేపథ్యంలోనే పలాసతో పాటు శ్రీకాకుళం ప్రాంతంలోనూ పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.ఆనాటి అక్రమాలపై భూ దందాలు,కొండలను,గుట్టలను మింగిన సీదరి అప్పలరాజు పై కూటమి ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు.కూటమి



ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకెళు తున్నారన్నారు.తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా ప్రస్తావించారు.విశాఖలోని హోటల్ దసపల్లాలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఇదిలా ఉండగా మే 28వ తేదీన యుగపురుషుడు,అన్న నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారం గా నిర్వహించాలని ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లాటినం జూబ్లీ (75) జన్మదిన వేడుకలను ఈనెల 19 న విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.అనంతరం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన పోస్టర్ ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు,బడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో వర్షం

అరకులోయ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:అరకులోయ మండలంలో మంగళవారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు ఉరుములు, మెరుపులతో ఆకాశం మేఘావృతమై ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. ఒంటిపూట బడుల కారణంగా విద్యనభ్యసించే బాలబాలికలను ఇళ్లకు వదిలి పెట్టే సమయంలో కురిసిన ఈ వర్షం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.ఉదయం పొగమంచు,మధ్యాహ్నం ఎండ తీవ్రత,ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు ఓ గంటసేపు కురిసిన ఈ వర్షంతో సేద తీరారు.వర్షంతో గ్రామాల్లోని మామిడి చెట్ల కాయలు రాలిపోవడంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రపంచ కళా దినోత్సవం



భీమునిపట్నం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ : ప్రపంచ కళా దినోత్సవం ప్రతి ఏట ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని సృజనాత్మకతపై ప్రపంచంవ్యాప్తంగా అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించిందని ఇటలీకు చెందిన చిత్రకారుడు లియోనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవంగా నిర్ణయించబడిందని కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచారని చిట్టివలస ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, ఈగల సంజీవి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ నిద్రపోతూ కనేది కల, నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొల్పేది కళ, ఆలోచనలకు రూపం ఇచ్చి అద్భుతాలు సృష్టించేదే కళ అని తెలిపారు. ఉపాధ్యాయుడు నరహరిశెట్టి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక తను వెలికి తీయడానికి కళలు తోడ్పడతాయన్నారు. విద్యార్థులచే వివిధ రకాల ఆకృతులు తయారు చేయించి ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాత్మక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తరళ్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..



నరసన్నపేట ఏప్రిల్ 15 మేజర్ న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులతో ప్రభుత్వ విద్య, పాఠశాలల స్థితిగతులు, ప్రత్యేక అడ్మిషన్ డ్రైవ్ మొదలగు విషయాలపై క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి. నియోజకవర్గంలోని అన్ని పాఠ శాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తూ విద్యార్థుల ప్రగతి పై దృష్టి సారించాలని, ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న ఆశయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకి అధికే అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. స్కూల్ మేడ్జింగ్ , మోడల్ స్కూల్ వ్యవస్థ ఏర్పాటు తదితర అంశాలపై మాట్లాడి విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, పోలాకి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, జలుమూరు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు, సారవకోట మండల విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.

## పనులు లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.



పలాస,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్.గుత్తేదారులు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన .రామారావు సూచించారు. ఉద్దానం ప్రాజెక్ట్ నుంచి పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు త్రాగునీరు సరఫరా కొరకు వేస్తున్న పైపులను మంగళవారం కమిషనర్ రామారావు తనిఖీ చేశారు.పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు చిరకాల కోరికగా ఉన్న ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుండి వాటర్ సప్లై కొరకు పైపులైన్స్ వర్క్ లకు సంబంధించి పాత జాతీయ రహదారి అక్కుపల్లి జంక్షన్ నుండి ఆర్డబ్ల్యూఎస్ ఆఫీసు వద్ద గల ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు జరుగుచున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజలకు అతి త్వరలో త్రాగునీరు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.

# పంచాయితీకి ట్రాక్టర్ బహుకరించాలని బహుకరించిన లారస్ లాబ్స్

పరవాడ, ఏప్రిల్ 15 ,మేజర్ న్యూస్:

మండలంలో గల గొర్లివానిపాలెం గ్రామపంచాయతీ రోజు రోజుకి విస్తరిస్తుంది. జనాభా కూడా భారీగా పెరిగిన నేపథ్యంలో గ్రామంలో చెత్త సేకరణకు పడుతున్న ఇబ్బందులు దృశ్య గ్రామ సర్పంచ్ గొర్లె అమ్మలు, కార్యదర్శి తనుశ్రీ లు లారెన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నర్సింగ్ రావు దృష్టికి సమస్యని తీసుకువెళ్లగా చెత్త సేకరణకు ట్రాక్టర్ బహుమతిగా అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక లారస్ ల్యాబ్స్ కార్యాలయం వద్ద లారస్ సంస్థ సీఈవో చావా సత్యన్నారాయణ , ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నర్సింగ్ రావు చేతుల మీద ట్రాక్టర్ ను గొర్లివానిపాలెం పంచాయతీ సర్పంచ్ గొర్లి అమ్ములు కుమారుడు గోపి కి అందజేశారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ గ్రామం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ దేవతలు ఆలయాలను లారస్ సంస్థ వారు బాగా చేయించారని సత్యనారాయణ దృష్టికి సర్పంచ్ కుమారుడుగోపి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న లారస్ లాబ్స్ వారికి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్లి రామారావు వార్డ్ నెంబర్ లు పోలిరెడ్డి అప్పారావు, పైల అప్పారావు ,పంచాయతీ కార్యదర్శి తరుణ శ్రీ ,పోలిరెడ్డి వెంకట్రావు లారెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ అక్రమాలపై చర్యలు తీసుకోండి.



కొత్తూరు ఏప్రిల్ 25(మేజర్ న్యూస్) పాతపట్నం నియోజకవర్గంపరిది కొత్తూరు మండలం తో సహా మెలియాపుట్టి, హిరమండలం మండలాల్లో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం సక్రమంగా అందడం లేదని సీతంపేట ఐటీడిఏ ప్రజాక్ట్ అధికారికి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిర్యాదు చేశారు. రేషన్ బియ్యం ఇవ్వకుండా వేలిముద్రలు వేయించు కొని ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వకుండా అధికార్లు మోసం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.బియ్యం పంపిణీ అక్రమాల పై రెవిన్యూ అధికారులకు ఎన్ని పర్యాయాలు పిర్యాదు చేసిన పట్టించు కొనకపోవడం వలన గిరిజనులు తీవ్ర అన్యాయానికి గురఔతున్నారని ఆమె అన్నారు.తక్షణమే ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని ఆమె పీఓ ను కోరారు.ఆదివాసీ గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, రహదారులు నిర్మాణం వంటి సమస్యలు కూటమి ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. అధికారం లోనికి వచ్చి పదకొండు నెలలు కావస్తున్న ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ముఖ్యంగా గిరిజనులకు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందించడం లేదని పేదరికం పెరిగి పోతుందని అన్నారు. ప్రాజక్ట్ అధికారిణి కలసిన వారిలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తో సహా కొత్తూరు యంపిపి సవర సావిత్రి , వైసీపీ మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు,సవర రమేష్ వివిధ గ్రామాల గిరిజనులు ఉన్నారు.

## పోర్టు రైల్వే లైన్ పరిశీలించిన ఆర్డీవో



సంతబొమ్మాళి, ఏప్రిల్ 15,మేజర్ న్యూస్ :

మూలపేట పోర్టు రైల్వే లైన్ కోసం సేకరించిన భూములను కూర్మనాథపురం వద్ద టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి మంగళవారం పరిశీలించారు. రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని పోర్టు అధికారులకు సూచించారు. మార్కెట్ వ్యాల్యూ ప్రకారం తన భూమికి పరిహారం ఇవ్వలేదని గ్రామానికి చెందిన కోట. రామ్మూర్తి ఆర్డిఓ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అందరికీ ఒకేలా పరిహారం ఇవ్వడం జరిగిందని ఆర్డిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ జి ఎం శంకర్, డిప్యూటీ తాసిల్దార్ హరి తదితరులు ఉన్నారు.



## గంజాయి తరలిస్తున్న ఇరువురు అరెస్ట్

రావికమతం ఏప్రిల్15 మేజర్ న్యూస్: గంజాయి తరలిస్తున్న ఇరువురిని అరెస్ట్ చేశామని రావికమతం ఎస్ఐ ఎం రఘువర్మ తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి కాలినడకన గంజాయి తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు మంగళవారం రావికమతం పొలిమేరలో తనిఖీ చేపట్టమన్నారు. దీనిలో భాగంగా తమిళనాడుకు చెందిన మురుగన్, తంగం లు 8 కిలోలు గంజాయితో పట్టు బడ్డారని తెలిపారు వీరి నుంచి గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించమన్నారు.

## మన మిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “మన మిత్ర– ప్రజల చేతిలో ప్రభుత్వం” (వాట్సాప్ గవర్నెన్స్ ) కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ పౌర సేవలను సులభతరంగా ప్రజలకు అందించడమే వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యమని తెలియజేస్తూ వాట్సాప్ నందు 9552300009 నెంబర్ ను మనమిత్ర పేరుతో నమోదు చేసుకుని హాయ్ అనే సందేశం పంపడం ద్వారా వివిధ రకాల ప్రభుత్వ సేవలను పొందవచ్చని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని డిజిటల్ అరెస్టులు పట్ల అప్రమత్తంగా ఉండాలని.సైబర్ మోసాలకు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 నకు కాల్ చేయవలసిందిగా తెలిపారు.మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను స్మార్ట్ఫోన్లోని ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలు పొందగలమని. శక్తి యాప్ ఆపదవేల మీ ఆత్మీయ నేస్తంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు.పై కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవోలకు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామ వార్డు సచివాలయల అధికారి ఎస్.మంజులవాణి, నర్సీపట్నం డివిజనల్ అభివృద్ధి అధికారి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్ర పాలెం లో నీటిసమస్య పరిష్కరించండి

### ఎంపీడీవోను కలిసిన జనసేన మండల నాయకులు



కొయ్యూరు ఏప్రిల్ 15మేజర్ న్యూస్: మండలంలో నీటి ఎద్దడిని నివారించి, ప్రధాన సమస్యగా చెత్త నిర్మూలనకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని మండల జనసేన పార్టీ నాయకులు స్థానిక ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ ను కోరారు. మంగళవారం ఎంపీడీవోనీ కలిసి అనేక సమస్యలు పరిష్కారం పై చర్చించారు. ముఖ్యంగా మండలంలో నీటి ఎద్దడి నివారణ పై దృష్టి సారించాలని ఎంపీడీవోను కోరారు. త్వరగా వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే పాత వాటర్ ట్యాంకులు శుభ్రం చేసి సక్రమంగా వాటర్ అ%శీ%దే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు కోరారు. తక్షణమే స్పందించిన ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించారు. వాటర్ సమస్య తలెత్తకుండా నూతనంగా మరొక ట్యాంక్ ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు . మండల కేంద్రంలో అనేక నూతన మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం నిధులు భారీగా వెచ్చిస్తుందని , సక్రమంగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధికి తోడ్పడతామని ఎంపీడీవో ఎస్ కే వి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శేషుబాబు, కార్యనిర్వాహణ అధికారులు పీతా సుధీర్ బాబు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో మెరిసిన బిపి కల్లాలు విద్యార్థులు





ఆనందపురం 15 మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ ఇటీవల ప్రకటించిన ఫలితాలలో బంటుపల్లి గ్రామ పంచా యతీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం శ్రీ చైతనకళాశాలలో బైపిసి లో కర్తు .లోహిత్ 940/1000 మార్కులు సాధించారు. అలాగే తిరుమల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న దొంతల. శశివల్లిక ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 460/475 మార్కులు సాధించారు. విద్యార్థులు అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రేపు జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

అరకులోయ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:

అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 17వ తేదీ గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి డాక్టర్ పి.రోహిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళా కార్యక్రమంలో 10 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని ఆమె చెప్పారు.ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.మరిన్ని వివరాలు తెలుసుకోగోరేవారు 9491057527 నెంబర్ కు సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డిపిజె.కుమార్, కార్యనిర్వాహణాధికారి మధు జాబ్ మేళా సమాచారాన్ని విలేకరులకు అందజేశారు.

## అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా డెమో




తగరపువలస, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవములలో భాగంగా మంగళవారం తగరపువలస జంక్షన్ వద్ద డెమో నిర్వహించడం జరిగింది. మరియు కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ జి. శ్రీనివాసరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## కే కోటపాడు లో వర్షంతో రైతన్నలు హర్షం .

కే కోటపాడు, ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్)

నిర్ణీత సమయంలో వర్షాలు కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఏకధాటిగా సుమారు గంటపాటు కురిసిన వర్షానికి పొలాల్లో నీరు చేరి కాయగూరల పంటలు చెరకు పంటలతో పాటు సరుగుడు, యూకలిప్టస్ వంటి తోటలకు ఈ వర్షాలు ఎంతో మేలు చేశాయి. ఈ వర్షంతో మామిడి రైతులకు కూడా మేలే జరుగుతుందని రైతన్నల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పశు గ్రాసం కోసం ఇబ్బంది పడుతున్న రైతులకు పచ్చిక పెరిగి పాడి పశు వులకు గడ్డి బాగా పెరుగుతుందని రైతులు సంతోషిస్తున్నారు. ఈ వర్షానికి పల్లం భూముల్లో పెసలు విత్తనాలు జల్లుకోవడానికి అనుకూలంగా ఉందని రైతులు భావిస్తున్నారు. ఎండలు ఉక్క పోతలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత



కశింకోట, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: కశింకోట మండలంలోని ఏఎస్ పేట గ్రామంలో అక్రమంగా గ్రామంలో తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు కశింకోట సిఐ అల్లు స్వామి తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా గ్రామంలో లారీలతో తరలిస్తున్నట్టు గుర్తించి లారీని అదుపులో తీసుకున్నట్టు స్వామినాయుడు తెలిపారు. గ్రావెల్ లారీని కశింకోట తహసిల్దార్ వారికి అప్పగించినట్లు తెలిపారు.

## విద్యుత్ అంతరాయం

కశింకోట, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్బీ

కశింకోట మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ 11 కె.వి తాళ్లపాలెం ఫీడర్ ఆర్ డి ఎస్ ఎస్ పనులు కారణంగా 16న బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురువానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జామ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని,జి. భీమవరం, సింగవరం, అచ్చెర్ల,కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందనీ ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ ఎస్ రామకృష్ణ తెలిపారు. అలాగే తాళ్లపాలెం ఫీడర్ పరిధిలోని వ్యవసాయ వినియోగదారులకు సమయాలు ఉదయం 4 గంటల నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మార్చబడ్డాయినీ చెప్పారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ , పౌష్టికాహార పక్షోత్సవం.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 15:పాతపట్నం మండలం ఆర్.ఎల్.పురం గ్రామ సచివాలయం నందు సర్పంచ్ పంపోలు శ్రీదేవి ఆధ్వర్యంలో ఆర్.ఎల్.పురం2. అంగనవాడి కేంద్రంలో ఐసిడిఎస్ వారు నిర్వహించిన పోషకాహార లోపంతో ఉన్న పిల్లల బాగోగులను కమ్యూనిటీ స్థాయిలో గర్భవతులు,బాలింతలు తల్లులందరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 రోజులలో పిల్లలో తీవ్రమైన పోషకాహార లోపం , మితమైన తీవ్రమైన పోషకాహార లోపం తో గూడిన గర్భస్థ శిశు సంరక్షణ గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంపోలు శ్రీదేవి, సూపర్ వైజర్ జి. అనూరాధ . ఎంఎస్కే అన్నపూర్ణ అంగనవాడి టీచర్స్ పాల్గన్నారు.

# నూతన విద్యా సంవత్సరానికి ప్రణాళిక సిద్ధం చేశాం

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. తిరుమల చైతన్య.**



టెక్కలి మేజర్ న్యూస్:15 నూతన విద్యా సంవత్సరం 2025 -2026 ప్రారంభమయ్యే సమయానికి ఏ పాఠశాలలో కూడా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ తిరుమల చైతన్య అన్నారు. మండలంలోని పోలవరం ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతి పాఠశాల పరిధిలో తల్లిదండ్రులకు విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న విద్య గురించి కార్యక్రమాలు ఉపాధ్యాయుల ద్వారా చేయిస్తున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి ఏప్రిల్ 21 నుండి దరఖాస్తులు చేసుకోవడానికి అన్ని విధాల సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 2 లక్షల 44,869 విద్యార్థులు ఉన్నారని, అందులో 10వ తరగతి విద్యార్థులు 20వేల తొమ్మిది వందల మంది పరీక్షల రాసినట్లు తెలిపారు. అయితే నూతన విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 2లక్షల 50 వేల మంది విద్యార్థులు ఉండాలని లక్ష్యం పెట్టుకున్నట్లు డిఈఓ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలల్లో అనేక యాప్ ల ద్వారా పని జరుగుతుందని, దాన్ని ప్రభుత్వం ఒక్క యాప్ (లీప్) తోనే క్రమబద్ధీకరణ చేసి రాబోయే జూన్ 12వ తేదీ నుండి ఒక్క యాప్ ద్వారా పనులు చేసేటట్లు వీలు కల్పిస్తుందని అన్నారు. జిల్లా మొత్తం పైన అన్ని విద్యా తరగతులకు 50% పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని స్పష్టం చేశారు. విద్యార్థుల సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలను మోడల్ ప్రైమరీగా మారుస్తామని, 6 7 8 తరగతిల విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలలకు తరలిస్తారని, 6 7 8 తరగతులు ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సంఖ్య 60 కంటే ఎక్కువగా ఉంటే దానిని హైస్కూల్ గా మారుస్తామని తెలిపారు. ఉపాధ్యాయ పోస్టులు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉంటాయని తెలిపారు. అలాగే ప్రతి పాఠశాలలో కూడా విద్యార్థులకు ఎలాంటిలోటు లేకుండా, ఉపాధ్యాయులు కొరత, బుక్స్, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ లు పాఠశాలలు ప్రారంభానికి ముందే అన్నీ విధాల ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సంఖ్య పెంచే విధంగా చూస్తున్నామని, త్వరలోనే అంటే ఈ నెలాఖరి లోగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో ఆయనతోపాటు ఎంఈఓ -1 డి తులసీరావు, ఎంఈఓ -2 డి చిన్నారావు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ విశ్వనాధం వర్ధంతి వేడుకలు.



పలాస,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్.

శ్రీకాకుళం జిల్లా మాజీ ఎంపీ,రాజకీయ కురు వృద్ధుడు డాక్టర్ కణితి విశ్వనాథం వర్ధంతి పలాస లో ఘనంగా నిర్వహించారు.పలాస తో పాటు పరిసర ప్రాంతాల్లో గల ఎంతో మంది పేదలకు వైద్యసేవలు, మరెంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించిన మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాథం రెండవ వర్ధంతి వేడుకలను పలాస లయన్స్ క్లబ్ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పైల వెంకటరావు(చిట్టి బాబు),పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ.సాయికృష్ణ,పలాస-కాశీబుగ్గ పట్టణ వైసిపి అధ్యక్షులు శిష్టు.గోపీ,పలాస మండల వైసీపీ అధ్యక్షుడు దువ్వాడ రవి కుమార్,పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి.ఆనందరావు, లో తలగాన కిషోర్, నెయ్యల.శివ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: కమ్యూనిటి హైలింగ్ సెంటర్లలో రాయితీ పై అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలను అద్దెప్రాతిపదికన రైతులు వినియోగించుకోవాలని టెక్కలి ఏడీఏ బి.వి. తిరు మలరావు, అన్నారు. మంగళవారం మండలం రేగులపాడు సచివాలయం పరిధిలో గల కమ్యూనిటి హైరింగ్ సెంటర్ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేం ద్రాలలో అద్దెకు కావాలసిన పరికరాల వివరాలను నమోదు చేసుకుంటే వాటిని రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వేసవి దుక్కులకు రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, వీఏఏ కె. భవాని,ఎంపీటీసీ పట్ట సింహాచలం రైతులు పాల్గొన్నారు.

## గర్భీణీలకు పౌషకాహారం తప్పనిసరి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: బిడ్డ గర్భంలో ఉన్నప్పటినుంచి (270 రోజులు) పుట్టిన తరువాత రెండు సంవత్సరాలు వరకు మొత్తం వెయ్యి రోజులు బిడ్డ పోషణ పెరుగుల విషయంలో పోషకాహారం తప్పని సరిగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎల్వీ. ప్రతాప్ సూచించారు. పోషకాహారం పక్షోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన మండలం సీతన్నపేట అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బిడ్డలపై తీసుకోవాల్సిన ఆహార నియమాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో హైమావతి, ఏసీడీపీవో రూపలత, సూపర్వైజర్ సత్యప్రియ, రూప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తాం..



- పోలాకి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ :ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ చెల్లాయివలస పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విద్య సామాన్యులకు దూరం చేస్తున్న నేటి పాలకుల విధానాలు భావితరానికి పెనుముప్పుగా మారే ప్రమాదం ఉందని,దీన్ని ఎదుర్కొని సామాన్యులకు విద్యను అందించేందుకు కృషి చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి తల్లిదండ్రులకు కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంరోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుసరాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ నిర్మాలదేవి, బి. రామారావు,బి. జితేంద్ర, ఎం. మల్లేశ్వరావు, శ్రీహరి ప్రసాద్,ఎస్ సాయిరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. గ్రామస్తులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బడిని బలోపేతం చేయడానికి సహకరిస్తామన్నారు

# ఉమ్మడి పీజీ సెట్ ను తక్షణమే రద్దు చేయాలి

## ప్రైవేట్ పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను తక్షణమేరద్దు చేయాలి

(సూర్య ప్రతినిధి, మేజర్‌న్యూస్ విశాఖపట్నం)

ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏ యూ రిజిస్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విద్యా వ్యతిరేక విధానాలు మరియు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 26,27,28 తేదీలలో(మూడు రోజుల) పాటు కడప జిల్లాలో నిర్వహిస్తున్న విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి అవగాహన పెంపొందించుకొని ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారం చేయడానికి వివిధ రూపాలలో శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉమ్మడి పీజీ సెట్ ను రద్దు చేయాలని అలాగే ఇచ్చిన మాట ప్రకారం ప్రైవేట్ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టి విద్యార్థులకు చదువు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ఆయా కళాశాలలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ అధ్యక్షుడు నెహేమియ ,కార్యదర్శి జెట్టి. అభిషేక్, ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి



యు.నాగరాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విద్యా వ్యతిరేక విధానాలు మరియు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 26,27,28 తేదీలలో(మూడు రోజుల) పాటు కడప జిల్లాలో నిర్వహిస్తున్న విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి అవగాహన పెంపొందించుకొని ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారం చేయడానికి వివిధ రూపాలలో శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉమ్మడి పీజీ సెట్ ను రద్దు చేయాలని అలాగే ఇచ్చిన మాట ప్రకారం ప్రైవేట్ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టి విద్యార్థులకు చదువు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ఆయా కళాశాలలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ అధ్యక్షుడు నెహేమియ ,కార్యదర్శి జెట్టి. అభిషేక్, ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, పాల్గొన్నారు

## ఘనంగా కుంచుమాంబ పండుగ మహోత్సవం



గాజువాక ,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ఉక్కు నిర్వశిత కాలనీ పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామ పంచాయతీ ఆరాధ్య దైవం పెంటమాంబ పండుగల్లో భాగంగా చివరి రోజు కుంచుమాంబ పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది.మంగళవారం నాడు మొదటిగా అమ్మవారి పూజర్లు ఘటాలు నెల్లిముక్కు పురవిధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు దొడ్డి పెద్దలు, నెల్లిముక్కు యువజన సంఘము సభ్యులు, ఆలయం కమిటీ సభ్యులు మాట్లాడుతు శ్రీ పెంటమాంబ జాతరను జయప్రదం చేసిన భక్తులందరికి ధన్యవాదములు తెలియజేసారు. ఎన్నడూ కనివిని ఎరగని రీతిలో పండుగలు వైభవంగా జరిగాయన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి, పత్రిక విలేకరులకు, వివిసి అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

## ఘనంగా భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో అంబేద్కర్ జయంతివేడుకలు



భీమునిపట్నం,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ : భీమునిపట్నం ఆర్డీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జన్మదిన వేడుకలు ఆర్డీవో సంగీత్ మాధుర్ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరము కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుబ్బారాయుడు, భీమిలి తాసిల్దార్ రామారావు , డివిజనల్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ బోనెలు ఏసేబు, జలగడుగుల శ్రీనివాసు, దుమ్మెద అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై మహిళలకు అవగాహన




అరకులోయ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:

అరకులోయ మండలం,చినలబుడు పంచాయతీ,హట్టగుడ గ్రామంలోని గిరిజన మహిళలకు పోషకాహారం పై మంగళవారం అవగాహన కల్పించారు.పోషణ్ పక్వాడ, కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా హట్టగుడ గ్రామ అంగన్వాడి కేంద్రం కార్యకర్త విజయ కుమారి గర్భిణీలు, బాలింతలు,పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్) అరకులోయ ప్రాజెక్టు అధికారిణి కె.శారద సూచనల మేరకు హట్టగుడ గ్రామంలో గిరిజన మహిళలతో ముందుగా సమావేశమై పోషకాహారం పై సుదీర్ఘంగా చర్చించి భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంగన్వాడి కార్యకర్త విజయ కుమారి అవగాహన కల్పించారు.వైద్య సిబ్బంది సలహాలు,సూచనలను పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆకుకూరలు తీసుకోవాలని ఆమె సూచించారు.ముఖ్యంగా నిల్వ ఆహార పదార్థాలు భుజించరాదని,పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కాచిన నీటిని మాత్రమే వినియోగించాలని కార్యకర్త విజయ కుమారి వివరించారు.

## గిరిజన గ్రామాల్లో దోమల బెడద ఎక్కువే:ఎమ్మెల్యే



అరకులోయ,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్:గిరిజన ప్రాంతంలో తేలికపాటి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నీటి నిల్వలు అధికంగా ఉంటుండడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంటుందని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం అన్నారు అరకులోయ మండలం, పెదలబుడు మేజర్ పంచాయతీ,రవ్వలగుడ గ్రామంలో శాసనసభ్యుడు దోమల మందు పిచికారి మొదటి విడత కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వచ్చే ఈ రవ్వలగుడ గిరిజన గ్రామంలో శాసనసభ్యుడు వైద్యులు,వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు.మలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యుడు దోమల మందు పిచికారిని చేపట్టారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం మాట్లాడుతూ ఈ సీజన్లో గ్రామాలలో దోమలు అభివృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అమాయక గిరిజనులు ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూనే గ్రామాల్లో సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. మలేరియా,డెంగ్యూ, విష జ్వరాల వంటి వ్యాధుల బారిన పడే గిరిజనులు సమీపాసుపత్రులను ఆశ్రయించే విధంగా,నాటు వైద్యంపై మొగ్గు చూపకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఆయన సూచించారు. ముఖ్యంగా గిరిజనులకు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం అన్నారు.ఈ కార్యక్రమంలో మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కమల కుమారి ,డీఎంఓ తులసీ రాజ్,ఏ ఎం ఓ సత్యం, కన్సల్టెంట్ శ్రీను,హెచ్ ఈ ఎం భద్రం,ఎస్ యు ఓ కుమారి,పి హెచ్ సి హెల్త్ విజిటర్ ముత్యాలమ్మ,ఎం టి ఎస్ సుజాత,ఏఎన్ఎం తుల, హెల్త్ అసిస్టెంట్ చిన్న,ఆశా కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్ పల్టాసింగి. విజయ్ కుమార్,పాంగి. పరశురాం,బూర్జ.కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం డీ కొని మహిళ మృతి



లక్కవరపుకోట ఏప్రిల్ )మం డలములోని రంగరాయపురం గ్రామ పొలిమేరల్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని ద్విచక్రవాహనాన్ని ఇంకో ద్విచక్రవాహనము డీ కొన్న ఘటనలో వాహనం వెనుక కూర్చున్న మహిళ క్రిందపడిపోయి తలకు గాయం కావడం తో మహిళ అక్కడికక్కడే చనిపోయింది వివరాల్లోకి వెళితే పిల్ల మురళి పిల్ల వరలక్ష్మిలు తల్లి కొడుకులు వీరు ఎస్ కోట లో టి టైం షాప్ నిర్వహిస్తున్నారు ఎస్ కోట నుంచి స్వా గ్రామం రంగరాయపురం వచ్చే సరికి రాత్రి 10 గంటలు కావచ్చింది అయినా వారి బంధువుల ఇంటికి పండగ నిమిత్తం బయలు దేరి వెళుతుండగా రాత్రి వేల రావొద్దు అని బంధువులు వరించడం తో గ్రామ్కి దగ్గరలో కొంత దూరం బండి పై వెళ్లి వెనుకకు తిరిగి వచ్చేస్తూ గ్రామం లోకి వెళ్లేందుకు విశాఖ అరకు ప్రధాన రహదారి పై గల టి టైం దగ్గర మలుపు తిరుగుతుండగా వెనుక నుంచి వేరే ద్విచక్ర వాహనం డి కొట్టడం తో వెనుక కూర్చున్న తల్లి పిల్లా రామలక్ష్మి (45) బండి పై నుంచి జారీ క్రింద పడి పోవడం తో తలకి గాయం అయ్యి రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే ప్రాణం వదిలేసింది ప్రమాదానికి కారణం అయిన వేరే ద్విచక్ర వాహనం వ్యక్తి అక్కడి నుంచి లేచి పరారీ అయిపోయాడు ఈ సంఘటన పై భర్త పిల్లా సీతారాం పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి బాడీ ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్ కోట సి ఎచ్ సి కి తరలించారు ప్రమాదానికి కారణం అయినా వాహనాన్ని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు ఈమె మృతి తో గ్రామం లో విషాద ఛాయలు అలముకున్నాయి

## నేడు మేడివాడ ఫిడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



రావికమతం ఏప్రిల్ 15 మెజర్ న్యూస్: మండలంలో రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న మేడివాడ ఫిడర్ లో బుధవారం విద్యుత్ సరఫర పాక్షికంగా నిలిపిస్తున్నామని. నర్సీ పట్నం ఈపీడీసీఎల్ ఈ ఈ రామకృ ష్ణారావు, మండల ఎలక్ట్రికల్ ఇంజ నీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ లీడర్ లో విద్యుత్ లైన్ పై వాలిపోయిన చెట్టుకొమ్మలను తొలగించేందుకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వీరు తెలిపారు. ఈ కారణంగా మేడివాడ, గర్జికం, మరుపాక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఈ గ్రామాల వినియోగదారులు ఇ అసౌకర్యానికి సహకరించాలని వీరు కోరారు.ఖ

## పరవాడలో భారీ చోరీ

పరవాడ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:

స్థానిక సంత బయలు వద్దగల లాలం రమణమ్మ ఇంటిలో దొంగల పడి బంగారం నగదు వెండి వస్తువులను తీసుకువెళ్లిపోయారని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో తన ఇంటిలో ఉన్న. 11 తులాల బంగారం. 92'000 నగదు తో పాటు 25'తులాల వెండి. దొంగతనం జరిగిందని ఫిర్యాదుల పేర్కొన్నారు. దొంగతనం జరిగిన ఇంటిని స్థానిక పోలీసులు సందర్శించి ఆ ప్రదేశానికి పోలీస్ డాగ్స్ తో పాటు క్లూస్ టీం సభ్యులు ఆధారాలను సేకరిస్తున్నారు.

## పలాస నెహ్రూ పార్క్ ను అభివృద్ధి చేయాలి.



పలాస,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్.

పలాస ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న నెహ్రూ ఊ(ముత్యాలమ్మ కోనేరు) ను అభివృద్ధి చేయాలని పలాస కాశీబుగ్గ వాకర్స్ క్లబ్ సభ్యులు కోరారు. ఈ మేరకు పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు మర్యాదపూర్వకంగా కలిసి ముత్యాలమ్మ కోనేరు సమస్యలను వివరించారు.అనంతరం వినతి పత్రం అందజేశారు.పలాస కాశీబుగ్గ ప్రాంతాలకు చెందిన ఎంతో మంది ప్రతీ రోజు వాకింగ్ చేస్తున్నారని,పార్క్ పాడవడంతో చిన్నారులు ఆటలు ఆడేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళారు.దీనిపై ఎమ్మెల్యే గౌతు శిరీష సానుకూలంగా స్పందించి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ముత్యాలమ్మ కోనేరు పార్క్ ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో పండిట్ రాజేంద్ర, బోయిన సత్యానంద్,దడియాల నరసింహులు,లండ నాగరాజు,రాము పాత్రో,బండారు బుజ్జి, బోనల బైరాగి,శిష్టు వసంతు,వెంగళ సూర్య ప్రకాష్, సిహెచ్ వాసు,బొంపల్లి అప్పారావు, బెల్లాల శంకర్ రావు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించండి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని స్థానిక అగ్నిమాపక ఇన్‌చార్జ్ ఆధికారి పీఆర్. రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్తపేట జంక్షన్, కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డు పై అగ్నిమాపక సిబ్బంది చేసిన విన్యాసాలు చూసిన ప్రేక్షుకులకు అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా మండే వస్తువులు దూరంగా వేయాలి. విద్యుత్, గ్యాస్ తదితర వస్తువులు ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులు మాత్రమే కొనుగోలు చేయాలి. ముఖ్యంగా ఇంట్లో చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు ఇతర మండే పదార్థాలు అందుబాటులో ఉంచవద్దుదన్నారు. అలాగే ఇంట్లో నీటిని ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు వంట గదిలోకి వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయాలని, అంటువంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆప్%-%ఆన్ చేయవద్దని అన్నారు. అలాగే వంట గదిలో కిరోసిన్, గ్యాస్ ఆదనపుగా ఉంచకూడదన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ప్రమాధం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాత్రలు గూర్తి దుఖానాదారులకు, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ ప్రతికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె. విశ్వనాథం, ఎం. ధనుంజయ తదితరులు ఉన్నారు.

# 18 ఏళ్ళ లోపు బాలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### బాల్య వివాహాలు నియంత్రించాలి
### కేటగిరీల వారిగా డాటా బేస్ తయారుచెయ్యాలి
### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, ఏప్రిల్ 15మేజర్‌న్యూస్ : పదవ తరగతి తరువాత ఇంటికి వెళ్ళిపోయే 18 ఏళ్ళ లోపు బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి బాల్య వివాహాలు జరగకుండా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాల్య వివాహ నియంత్రణ కమిటీ సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలను గ్రామ స్థాయిలోనే గుర్తించాలని, పరిష్కరించలేని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని ఆదేశించారు. గ్రామ, మండల, డివిజనల్ స్థాయి చైల్డ్ మేరేజ్ ప్రొబేషన్ ఆఫీసర్స్ సమర్ధవంతంగా పని చేయాలన్నారు. కిశోరి వికాసంలో సఖి గ్రూప్స్ సమర్ధవంతంగా పనిచేస్తే, బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సి తగ్గుతుందన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ అయిన పిల్లలను ఈ విద్యా సంవత్సరంలో రెగ్యులర్ స్కూల్ లో అడ్మిట్ చేయాలని, 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు. గిరిజన సంక్షేమ డిడి, డిఇఓ, సి. డి. పి. ఓ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి పరస్పర సమన్వయంతో శిక్షణలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటి వరకు నియంత్రించబడిన 48 బాల్య వివాహాల పిల్లలను గుర్తించి వారికి ఇష్టమైన రంగాలలో ప్రవేశం కల్పించాలన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్ళు దాటిన పిల్లలను ఒకటవ తరగతిలో జాయిన్ చేయాలని, ఈ నెల 21,22,23 తేదీలలో అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసు, సి. డి. పి. ఓ లు గ్రామస్తుల సహకారంతో పండగ వాతావరణంలో ఈ కార్యక్రమ0 నిర్వహించాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ, పాలిచ్చే తల్లులు, కిశోర బాలికలు మరియు రక్త హీనత కలిగిన పిల్లలు, అనాధలు, పాక్షిక అనాధలు, విభిన్న ప్రతిభావంతులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తదితర కేటగిరీలలో పూర్తీ డేటాను సేకరించి మండల స్థాయిలో విధ్యాశాఖాదికారులకు అందజేయాలన్నారు. అదేవిధంగా పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ కు వెళ్ళే వారిని ఆయా పాతశాలలకు దగ్గరగా ఉన్న కలాశాలలతో టై అప్ చేయాలన్నారు. వారికి ఈ మూడు రోజుల పాటు పై తరగతిలో ఉన్నామనే విధంగా అవగాహన కల్పించి ప్రాధమిక , ఉన్నత పాటశాల, కళాశాల అనే భయాన్ని పోగొట్టాలని సూచించారు. మిషన్ వాత్సల్య స్పానషర్షిప్ అప్లికేషన్స్ అన్నిటిని ఐ. సి. డి. ఎస్, ప్రాజెక్టు ఆఫీస్ కు పంపించాలన్నారు. కిశోరి వికాసం బాలికలకు ఉన్న స్కీముల గురించి వారికి వివరించాలన్నారు. కిశోరి బాలికలకు సమ్మర్ క్యాంప్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లల వివరాలు విద్యా శాఖ నుండి తీసుకొని అంగన్వాడీ టీచర్, మహిళా పోలీస్ ల ద్వారా చదువు గురించి అవగాహన కల్పించి తిరిగి స్కూల్ లలో చేర్పించాలని ఆదేశించారు.

జిల్లా బాలల రక్షణ అధికారి (డిసిపిఓ) టి. సద్దు నివేదికలను విద్యా శాఖకు పంపకపోవడంపై ఆగ్రహారం వ్యక్త పరచిన కలెక్టర్ ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ సమావేశానికి గిరు హాజరైన ఇద్దరు ప్రోబ్షనరి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వెంటనే వారి సంచాలకులకు ఫోన్ చేసి పాడేరు 11 మండలాలకు అనకాపల్లి ప్రొబేషన్ అధికారిని, రంపచోడవరం 11 మండలాలకు రాజమండ్రి ప్రొబేషన్ అధికారిని ఇన్ చార్జ్ గా నియమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ఇన్ చార్జ్ పిడి ఎస్తేర్ రాణి, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎస్ఎస్ఎ ఎపిసి స్వామి నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి డా. పి. రోహిణి, కార్మిక శాఖ ఏసి టి. సుజాత, ఎస్ డి సి ఎం.వి ఎస్ లోకేశ్వర రావు, జిసిడిఓ సూర్యకుమారి, జిల్లా బాలల రక్షణ అధికారి టి. సద్దు, ఐసిడిఎస్ సిడిపిఒలు, వర్చువల్ విధానంలో ఐటిడిఎ ల ప్రాజెక్ట్ అధికారులు, ఎంఇఓ లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్ర రోడ్డు విస్తరణలో పక్షపాతం

### ముడుపులు ఇచ్చిన వారికి కొలతల్లో తేడా చేశారంటూ ఆరోపణలు




సంతబొమ్మాలి,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్ :మండలం బోరుభద్ర గ్రామంలో రోడ్డు విస్తరణ లో పక్షపాతం చోటు చేసుకుంది. మార్కింగ్, భవనాలు కూల్చివేత, చాలాచోట్ల కొలతల్లో తేడా ఉండడం అందుకు కారణం.వంకరటింకరగా మురికి కాలువ నిర్మాణం చేపట్టడంపై స్థానికుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే బోరుభద్ర ఇసుక బంధ చెరువు నుండి నుండి శివాలయం వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి నిధులతో బోరుభద్ర గ్రామంలో రోడ్డు విస్తరణ పనుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. విస్తరణలో భాగంగా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులు రోడ్డు మధ్య నుండి ఇరువైపులా 25 అడుగులకు మార్కింగు ఇచ్చారు. రోడ్డుకు ఇరువైపులా భవనాలు కూల్చివేతలో పక్షపాతం చోటు చేసుకుంది. ముడుపులు తీసుకుని కొలతల్లో వ్యత్యాసం చూపించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక దగ్గర 20 అడుగులు, మరోచోట 22 అడుగులు, మరోచోట 24 అడుగులు వరకు కూల్చివేత అధికారులు చేపట్టారు. రెండంతస్తులు, మూడంతస్తులు భవనాలు ఉన్నచోట కింద భవనం కింద కూల్చి పై ఉన్న రెండు, మూడు భవనాలు కూల్చివేయకుండా వదిలివేయడంపై స్థానికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదల ఇళ్లను కొలతల ప్రకారం కూల్చివేసి వ్యాపారస్తుల ఇల్లు కూల్చివేతపై కొలతల్లో వ్యత్యాసం చూపడంతో పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మార్కింగ్ ఇచ్చిన చోట నుండి కూల్చివేత చేయకుండా మురికి కాలువ నిర్మాణం వంకర టింకర్ గా ఉండడంతో పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు కూడా అభ్యంతరం వ్యక్తం చేసిన సంఘటన ఉన్నాయి. ఇష్టానుసారం మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టడంతో మురుకునీరు ఎటు వెళుతుందో అర్థం కాని పరిస్థితిలో స్థానికులు ఉన్నారు. రోడ్డు విస్తరణలో అందరికీ ఒకేలా న్యాయం చేయకపోతే ఆందోళన తప్పదని పలువురు స్థానికులు హెచ్చరిస్తున్నారు. కొలతల్లో వ్యత్యాసం చూపారు:-రోడ్డు విస్తరణ కొలతల్లో అధికారులు వ్యత్యాసం చూపారు. పేదలకు ఒక రకం వ్యాపారస్తులకు మరో రకంగా పక్షపాతం చూపారు.మురికి కాలువ నిర్మాణం కూడా వంకలు వంకలుగా చేపట్టారు. అందరికీ ఒకేలా న్యాయం చేయాలి.

## గొలుగొండ గ్రామసభ



గొలుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూసగొలుగొండ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ గొలుగొండ గ్రామపంచాయతీ లో గ్రామసభ గ్రామ సెక్రెటరీ రమణ పంచాయతీ ప్రెసిడెంట్ అప్పారావు ఆధ్వర్యంలో జరిగినది వేసవి కాలము వస్తున్న సందర్భంగా బోర్లు బోర్లు ప్లాట్ఫారాలు వేసవిలో మంచినీటికి ఎద్దడి లేకుండా చూడాలని గ్రామ సభలో తీన్మార్ తీయడం అయినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ రాష్ట్ర బీజేపీ నాయకులు జిల్లా బీసీ సాదికార సమితి జిల్లా అధ్యక్షులు గండేపల్లి రాము మాజీ ఎంపీపీ కె లక్ష్మీనారాయణ జనసేన పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి గ్రామ సచివాలయ విఆర్ఓ మరియు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం మరియు ఉపాధి పథకం వి ఆర్ పి నాగలక్ష్మి మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గొలుగొండ తాసిల్దార్ పై అసభ్యకరం మాట్లాడిన వ్యక్తిపై కేసు



గొలుగొండ ఎస్సై పి రామారావు

గొలుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ గొలుగొండ మండల రెవెన్యూ అధికారిపై గొలుగొండ మండలం పాకలపాడు గ్రామానికి చెందిన అల్లు వెంకటరమణ గొలుగొండ తాసిల్దార్ పై అనుచిత అసభ్యకరమైన మాటలతో మాట్లాడిన సందర్భంగా గొలుగొండ తాసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొలుగొండ ఎస్సై పి రామారావు అల్లు వెంకటరమణ పై కేసు నమోదు చేసి నట్లు విలేకరుల సమావేశంలో తెలియపరిచారు

# స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులు ఆపాలి.

### కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు.

విశాఖపట్నం ఏప్రిల్ 15మేజర్‌న్యూస్ :

స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులను వెంటనే ఆపివేయాలని కాంట్రాక్ట్ కార్మికులు ఏప్రిల్ 16 నుండి చేస్తున్న నిరవధిక సమ్మెకు విశాఖ అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తుందని జేఏసీ చైర్మన్ ఎం జగ్గు నాయుడు తెలిపారు. ఈరోజు సాయంత్రం జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీసులో అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ సమావేశం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్లు బి నాగభూషణం (%×త్‌బ౩%) ఎం మన్మధరావు సి ఎఫ్ టి యు ఐ అధ్యక్షులు ఎన్ కనకారావు, ఏపీ ఎఫ్ టి యు జిల్లా నాయకులు దేవా లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు 11440 కోట్ల రూపాయలు ప్యాకేజీ ఇచ్చిందని, దీనితో ప్లాంటు మునుగడకు ఏ ఇబ్బంది లేదని చెబుతూ మరో ప్రక్క ఇప్పటికే 600 మందిని టెండర్లు అయిపోయాయనే పేరుతో కాంట్రాక్ట్ కార్మికులను నిలిపివేసింది అన్నారు. అలాగే 1503 మందిని తొలగిస్తున్నట్లు లిస్టులో ప్రకటించారన్నారు. ఈ సంవత్సర%శీ% చివరకు 5600 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ఈ అక్రమ తొలగింపులు ఆపాలని, కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధికి రక్షణ కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి విడనాడాలని కోరుతూ ఏప్రిల్ 16 (రేపటి నుండి) స్టీల్ ప్లాంట్ లోని అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో "నిరవదిక సమ్మె" చేస్తున్నారన్నారు. ఈ సమ్మెకు విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న ఈ సమ్మె నూటికి నూరు శాతం విజయవంతం అవుతుందన్నారు. ఈ సమ్మెను విచ్చిన్నం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పోలీసులను మోహరిస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను రక్షిస్తామని చెబుతూ కాంట్రాక్ట్ కార్మికుల




తొలగిస్తూ ఉంటే "నీమ్మకు నీరెత్తినట్టు" వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే విశాఖ పార్లమెంటు సభ్యులు మరియు శాసనసభ్యులు జోక్యం చేసుకొని కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులకు అండగా విశాఖ జిల్లాలోని కార్మికులంధరనీ ఐక్యం చేసి పోరాడుతామన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు ఈనెల 18వ తేదీన గాజువాక లో, 19వ తేదీన నగరంలోనూ జరుగుతున్నటువంటి ప్రదర్శనలకు అఖిలపక్ష కార్మిక,ప్రజా సంఘాల తరఫున తాము కూడా పాల్గొంటామని తెలిపారు. జేఏసీగా జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలను, ఎంపీలను కలిసి కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులు ఆపే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు. ఈ సమ్మె వల్ల జరిగే పరిణామాలకి రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటాదని తెలిపారు. ఈ సమావేశంలో పబ్లిక్ సెక్టర్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్ జ్యోతీస్వరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ పి. మని, విశాఖ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి. జగన్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు వై రాజు, మత్స్యకార కార్మిక సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, అఖిలభారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు యూఎస్ ఎన్ రాజు, మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ యూనియన్ నాయకులు కేఏజే రావు ( శివ) ఏపీ మెడికల్ %ఽ% సేల్స్ రిప్రజెంటేటివ్ నాయకులు కెవిపి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ప్రతిభ చూపిన శీనును సన్మానించిన విద్యాశాఖ మంత్రి



రావికమతం ఏప్రిల్ 15 మేజర్ న్యూస్: ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన గొలగన శ్రీనును ఉండవల్లి కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం సత్కరించారు. ఇ ఏడాది విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన 52 మందిని ప్రభుత్వం తరఫున సన్మానించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రావికమతం మండలం జెడ్. కొత్తపట్నం గ్రామానికి చెందిన గొలగాన శ్రీను ఒకేషనల్ కోర్సులో 941 మార్కులు సాధించడంతో ఉండవల్లి రావాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి పిలుపు వచ్చింది. ఈ మేరకు వెళ్లిన శ్రీనును విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయిలో కొత్త పట్నానికి పేరు తెచ్చిన శ్రీనును గ్రామస్తులతోపాటు కొత్తకోట జూనియర్ కాలేజీ సిబ్బంది అభినందించారు. శ్రీను తన అంగవైకల్యాన్ని సైతం అధిగమించి నిరుత్సాహపడకుండా కష్టపడి చదివి ఒకేషనల్ కోర్సులో అత్యధిక మార్కులు సాధించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య..

### - ఎంఈఓ ఉప్పాడ శాంతారావు..



నరసన్నపేట ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండలం సత్యవరం, జమ్ము గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి శాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను కలసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న ప్రదేశానికి చేరుకొని వారితో సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవరం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఒకలా రత్నమాల, ఉపాధ్యాయులు జమ్ము పాఠశాల ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల ప్రజల చిరకాలవాంఛను సాకారం చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 15:పాతపట్నం మండలం, అచ్యుతా పురం, అంతరాభ, చంగుడి, సరాలి, అప్పోజి పేట,మాకనాపల్లి గ్రామాలకు సుమారు 30 సంవత్స రాలుగా సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని గత ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం నాడు ?3.05 కోట్ల రూపాయలు పి.ఆర్ నిధులతో బి.టి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ రహదారి నిర్మాణంతో 6 గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి అలాగే ఇచ్చిన హామీని 10 నెలల లోపే పూర్తి చేసుకున్నందుకు ఈ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘన స్వాగతం పలికారు,శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికై కట్టుబడి ఉన్నానని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే సుమారు 450 కోట్ల రూపాయలు పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికై కేటాయించిందని తెలిపారు పాతపట్నం చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతీ గ్రామానికీ రహదారి నిర్మించడం జరుగుతుందని,డోలి మోత లేని గిరిజన గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు కార్యక్రమంలో ప్రజలు,అధికారులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్టంలో ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తాం

- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ : వడ్డాది లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు విలేకరుల సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మాణమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,98,710 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు తాతయ్య బాబు తెలిపారు. ఎస్సీ 1,57,383 ఎస్టీ 45,766 బీసీ 3,73,204 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. బీసీ, ఎస్సీలకు అదనపు రూ.50వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75వేల చొప్పున ఇస్తామన్నారు. గృహ నిర్మాణాల కోసం మొత్తంగా రూ.3,219 కోట్లు అదనంగా ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్టం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా రాష్టంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నామా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డాది టిడిపి టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల ప్రజల చిరకాలవాంఛను సాకారం చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 15:పాతపట్నం మండలం, అచ్యుతాపురం, అంతరాభ,చంగుడి,సరాలి,అప్పోజి పేట,మాకనాపల్లి గ్రామాలకు సుమారు 30 సంవత్సరాలుగా సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని గత ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం నాడు ?3.05 కోట్ల రూపాయలు పి.ఆర్ నిధులతో బి.టి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ రహదారి నిర్మాణంతో 6 గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి అలాగే ఇచ్చిన హామీని 10 నెలల లోపే పూర్తి చేసుకున్నందుకు ఈ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘన స్వాగతం పలికారు,శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికై కట్టుబడి ఉన్నానని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే సుమారు 450 కోట్ల రూపాయలు పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికై కేటాయించిందని తెలిపారు పాతపట్నం చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతీ గ్రామానికీ రహదారి నిర్మించడం జరుగుతుందని,డోలి మోత లేని గిరిజన గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు కార్యక్రమంలో ప్రజలు,అధికారులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల సమస్యపై ఐటిడిఏ పిఓ కి వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 15:పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి కొత్తూరు ఎంపిపి సావిత్రి, గిరిజన ప్రజలతో కలిసి ప్రాజెక్టు ఆఫీసర్, ఐటిడిఏ సీతంపేట వారిని కలసి పలు గిరిజన సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఎండ తీవ్రత వలన నీటి ఎద్దడి ఉండటంతో గ్రామస్థులు త్రాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. రహదారులు సౌకర్యం కొరకు, రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోంది గిరిజనులు వేలిముద్రను తీసుకొని బియ్యం పంపిణీ చేయకుండ ఉన్నారని సమస్యను ఎన్ని సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళు _న్న పట్టించుకోవటం లేదన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకొని గిరిజనులు తగు న్యాయం చేయాలని కోరారు.

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను కలిసిన హౌసింగ్ పిడి.



పలాస,ఏప్రిల్ 15,మేజర్ న్యూస్.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం పలాస నియోజకవర్గం హౌసింగ్ ప్రత్యేక అధికారి బి.నాగేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ పలాస నియోజకవర్గానికి హౌసింగ్ ప్రత్యేక అధికారిగా తనను నియమించిందని,పలాస నియోజకవర్గం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు.ఆయనతో పాటు పలాస ఎంపిడిఓ వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.